నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
సోమవారం | ఫిబ్రవరి 10, 2025 | www.navatelangana.com

చలో ఢిల్లీ పోస్టర్ల ఆవిష్కరణ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గిరిజనుల సమస్యల పరిష్కారంకు ఫిబ్రవరి 12వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన చలో ఢిల్లీ పోస్టర్ ను మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సందర్భంగా సూర్వీర్ సేవాలాల్ మహారాజ్ జయంతి (ఫిబ్రవరి 15) ను జాతీయ సెలవుదినంగా ప్రకటించాలని, లక్కీషా బంజారా విగ్రహాన్ని పార్లమెంట్ హాల్లో ప్రతిష్ఠించాలని, బంజారాలు మాట్లాడే గోర్ బోలి భాషను గుర్తించి రాజ్యాంగం 8వ షెడ్యూల్లో చేర్చాలని, జాతీయస్థాయిలో బంజారా లకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని, హాతి రాం భావోజీ మఠానికి సంబంధించిన ఆస్తులను కాపాడి, టీటీడీ బోర్డు లో బంజార లకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్ పూర్యా నాయక్, కార్తీక్, అభిషేక్, నరేష్, బూత్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బస్వరాజు, మహబూబ్ నగర్ మాజీ కౌన్సిలర్ రామకృష్ణ మరియు తదితరులు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి..రూ.1.50లక్షల విరాళం



నవతెలంగాణ - జడ్చర్ల

మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట (డాక్) ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన వెలసిన బంగారు మైసమ్మ తల్లి దేవాలయ అభివృద్ధి నిమిత్తం బీఆర్ఎస్ యువ నాయకులు చించోడు అభిమన్యు రెడ్డి రూ.1.50 వేల నగదును విరాళంగా అందజేశారు. ఆదివారం 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి, 2వ వార్డు కౌన్సిలర్ బుక్క మహేష్, నాయకులు కృష్ణా రెడ్డి, లింగం, మహేష్ గౌడ్‌లు బంగారు మైసమ్మ తల్లి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రూ.1.50 రూపాయల చెక్కును దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కోట్ల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ యువ నాయకులు అభిమన్యు రెడ్డి దేవాలయాల, బడుల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేయడంలో ముందుంటారని అన్నారు. అందులో భాగంగానే బంగారు మైసమ్మ దేవాలయ అభివృద్ధి నిమిత్తం రూ. లక్ష 50 వేల చెక్కును అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్, గుండు చంద్రశేఖర్, మిద్దె నాగరాజు, జయ శ్రీవాత్సవ్ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్లు ఐక్యంగా పనిచేయాలి : దగ్లాస్



నవతెలంగాణ - మిడ్జిల్

దేవుని సేవలో పాస్టర్ లందరూ ఐకమత్యంతో పని చేయాలని ఎంబీ ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత పాస్టర్ల అందరి పైన ఉందని ఎంబీ మిషన్ బోర్డు రిప్రజెంటివ్ డాక్టర్ దగ్లాస్ అన్నారు. మండల కేంద్రంలోని చర్చి లో 500 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించారు. పాస్టర్లపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించాలని, భారతదేశంలో అన్ని మతాలు, అన్ని కులాలు సమాన మేనని ప్రభుత్వాలు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు రుతమ్మ రాజారత్నం, మాజీ ఎంపీటీసీ సభ్యులు మహ్మద్ గౌస్, వెంకటయ్య, పాస్టర్లు, రఘునందన్, మార్కెట్ డైరెక్టర్ బంగారు, వివిధ గ్రామాల చెందిన పాస్టర్లు పాల్గొన్నారు.

అన్నదానం



నవతెలంగాణ - నవాబ్ పేట

నవాబుపేట మండలకేంద్రానికి సంత కొరకు (అంగడి) చుట్టుముట్టు గ్రామాలు, తండాల నుంచి దాదాపు 70 గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత అన్నదానం విజయవ ంతమైందని జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి తెలిపారు. దీంతో పాటు ఉదయం 6 గంటలకు ఫతేపూర్ మైసమ్మ దగ్గర వానర సమూహమునకు (కోతులకు) పండ్లు కూరగాయలు ఆహారముగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేకే ట్రస్ట్ డైరెక్టర్, మండల వ్యాపార సంఘ అధ్యక్షులు సుధాకర్ చారి నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పుట్టి ఆంజనేయులు , పుట్టోనిపల్లి లోకేష్ , నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ వైస్ చైర్మన్ టంకర నిరంజన్, జేకె ట్రస్ట్ డైరెక్టర్ హృదయ్ పవిత్ర చారి,పుట్టి మహేష్ కుమార్, నాగలింగం, రఘు, నరేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతర సమయంలో ..
ఆటోలు జాగ్రత్తగా నడపాలి

- కడియాల మోహన్

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మన్నెంకొండ జాతర సమయంలో ఆటోలు జాగ్రత్తగా నడపాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ ఆటో కార్మికులకు సూచించారు ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం అనుబంధ సంఘమైన మన్నెంకొండ స్టేజీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ముద్రించిన గుర్తింపు కార్డులను ఆటో కార్మికులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల తిరుపతి గా భావించే మన్నెంకొండ జాతరకు అత్యధికులు పేద ప్రజలే వస్తారని చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి కూడా ఎక్కువమంది వస్తారని వారందరిని సురక్షితంగా జాతరకు తీసుకెల్లె బాధ్యత ఆటో కార్మికుల పైన ఉంటుందని తెలిపారు ముఖ్యంగా ఘాట్ రోడ్ మీద జాగ్రత్త ఆటోలు నడపాలని సూచించారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రయాణం కొనసాగించాలని తెలిపారు మన్నెంకొండ స్టేజి ఆటో యూనియన్ పేరును ప్రతి ఒక్క ఆటో కార్మికులు నిలబెట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి హనుమంతు మండల నాయకులు ఆటో యూనియన్ నాయకులు చిన్న వెంకట రాములు, కే సాయిలు, రామచంద్రయ్య, దశరత్ నాయక్, రాజకృష్ణ, ఇరియా నాయక్, పీ. లక్ష్మణ్, రవిబాబు, కే శ్రీనివాసులు, కే మల్లేష్, చిన్న కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ - నవాబ్ పేట

మండలంలోని గురుకుంట గ్రామానికి చెందిన బీఆరెస్ నాయకులు ప్రతాప్ మేనల్లుడు మధు (38) గురుకుంట శివారులో వ్యవసాయ పొలానికి వెళ్లి ఓ చింత చెట్టుకు ఉరేసుకుని చనిపోయిన సంఘటన ఆ గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మధు గత కొన్ని రోజులుగా ఆరోగ్యం పట్ల మానసిక ఒత్తిడే ఉండొచ్చని భావిస్తున్నారు. మధు చిన్న నాటి నుండే మేనమామ ప్రతాప్ దగ్గర ఉండేవాడని తెలిపారు. మధు తల్లి పద్మమ్మ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఘన సన్మానం



నవతెలంగాణ - మిడ్జిల్

తెలంగాణా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం మిడ్జిల్ నుండి రంగారెడ్డి జిల్లా వెల్జాల్ గ్రామంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని సమాచారాలు రావడంతో మాజీ జెడ్పిటిసి గౌస్ రబ్బాని ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకె ళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథ కాలు అన్ని వర్గాలకు అందించే బాధ్యత ప్రతి కార్యకర్త పైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, జహీర్ ,లక్ష్మారెడ్డి, ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

పాతనాణేల 'తపస్వీ'

- వందేళ్ల క్రితం నాణేలు 193 దేశాలవి, 160 దేశాలవి నోట్లు
- బ్రిటీష్ కాలం నాటి.. వెండి, రాగి, ఇత్తడి అల్యూమినియం, కరెన్సీ సేకరణ
- అహర్నిషలు కరెన్సీ సేకరణలో చిరుద్యోగి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఆయన విద్యుత్ శాఖలో పనిచేస్తున్న చిరుద్యోగి. దిన చర్యలో బాగంగా విధులకు వెళ్లి వచ్చి తీరిక సమయంలో ఇష్టమైన పుస్తకాలు చదివేవారు. ఒక రోజు చతుర పుస్త కంలో చక్రవర్తుల మధుసుదన్ రాసిన ఆర్టికల్ చదివారు. ఆయన ప్రపంచ వ్యాప్తంగా చలామణిలో ఉన్న నాణేలు, కరెన్సీల సేకరణపై ఆయన వ్యాసం రాశారు. పురాతన కాలం నాటి నాణేలు, కరెన్సీలపై రాసిన వ్యాసంలో ఉంది. గతంలో చలామణిలో నాణేలు, క్రీస్తుశకం తర్వాత వచ్చిన నాణేలు ఏయే దేశాలు ఎలా ముద్రించేవారో తెలుసు కోవాలనే ఆలోచన వచ్చింది. దీంతో ఆయన 25 ఏళ్లుగా తన చేసిన అవిరళ కృషితో 193 దేశాల నాణేలు, 160 దేశాల నోట్లను సేకరించి భద్ర పరిచారు.వీటిని ప్రభుత్వం గుర్తించి భద్రపరిచడానికి మ్యూజియం మాదిరిగా ప్రదర్శన చేసేందుకు ఉపయోగించాలని ఆయన కోరుతు న్నారు. పాత నాణేలను సేకరించి భద్రపరచడం ఆయన అభిరుచి, భద్ర పరిచిన నాణేలను విద్యార్థులు, యువతలో ప్రేరణ వచ్చేలా వివిధ కార్యక్రమాల్లో ప్రదర్శిస్తారు. అరుదైన కొన్ని నాణేలను కొనుగోలు చేశాడు. మరికొన్నిటిని దానికి విలువ చేసేంత మరో నాణెం ఇచ్చి తీసుకునేవారు. మరికొందరు ఉదార వాదులు అయితే ఉచితంగానే ఇచ్చేవారని చెబుతున్నారు. క్రీస్తు శకం మొదలు కొని నేటి దాక వివిధ దేశాల వారు ముద్రణ చేసిన నాణేలను సేకరించి భద్రపరిచారు. ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాతలు కల్గిన చైనా, అమెరికా, బ్రిటన్, రష్యా, జర్మని వంటి దేశాల కరెన్సీ, నోట్లను సేకరించారు. ఇప్పుడు ఆయన దగ్గరున్న కరెన్సీ, నోట్ల విలువ చూస్తే.. 10 లక్షలకు పైగానే ఉంటుంది. నిజా ం నవాబులు, బ్రిటీష్‌రాజులు, అమెరికా , చైనా దేశం వంటి అతి ముఖ్య మైన కరెన్సీల సేకరణలో ఆయన చేసిన కృషి అబినందనీయం అని చెప్పవచ్చు. కరెన్సీల సేకరణతో పాటు నిజాం నవాబుల కాలం నాటి జీఓలను వివరించే ఓ పుస్తకం సైతం సేకరించారు. ఇండియాకు చెందిన రిజర్వు బ్యాంకు 1950లో ముద్రించిన రెండు రూపాయల నోట్లను సేకరించారు. దీనిపై గుజరాత్ బాషలో ఉంటుంది. ఒక రూపాయి మత్రం భారత ప్రభు త్వం ముద్రించినట్లు తెలుస్తోంది. 20 రూపాయల నోటు 786 నెంబరుతో ఉన్నవి ఆయన దగ్గర పదివరకు ఉన్నా యి. ఇండోనేషియా కరెన్సీపై గణపతి ముద్ర ఉండటం విశేషం. జింబాబ్వే వెయ్యి కోట్ల కరెన్సీ నోటు సైతం సేకరిం చారు. ముఖ్యంగా 50, 100, 1000 నోట్లను అధికంగా సేకరించారు. ఇక ఒక రూపాయి నాణెంపై 18 సంతకాలు ఉన్నవి సేకరించారు. మహమ్మదలీ జిన్నా బొమ్మ ఉన్న నాణె ంతో పాటు అనేక దేశ ప్రముఖుల బొమ్మలు ఉన్న నాణేలు ఉన్నాయి. ఇండియాకు చెందిన నెహ్రు, గాంది, ఇందిర గాంధీ బొమ్మలు కల్గిన నాణెలను సేకరించారు. జర్మని దేశం 1910లో ముద్రించిన రూ. 100ల నాణెం అత్యంత ఆధునికంగా ఉంటుంది. రష్యన్ 10,25,100నోట్లను సైతం సేకరించారు. టంజానియా 10 వేల నోట్లు సైతం ఆయన వద్ద ఉంది. అయితే రష్యా వారు ముద్రించిన పావు మీటర్ నోట్ ఉండటం విశేషం. సద్దాం హుస్సేన్ ముఖ చిత్రం కల్గిన నోటు , చేనేత కార్మికుల పేరుతో ముద్రించిన 2,5, 10 నోట్లు సైతంయ ఉన్నాయి. రుమేనియా 10 వేల నోటు సైతం ఇక్కడ ఉంది. పది దేశాలకు చెందిన ప్లాస్టిక్ నోట్లు అతి మృదువుగా ఉన్నాయి. మన ఇండియా ప్రభు త్వం 1950లో ముద్రించిన మొదటి 100రూల కరెన్సీ ఉం ది. పిన్‌లాండ్, బ్రిటన్, ఉగండా వంటి దేశాల నాణేలు, కరెన్సీలు సేకరించిన వాటిలో ఉన్నాయి. అమెరికా 52 క్రైన్స్ ఇలా ప్రపంచ దేశాల క్రైన్స్ కరెన్సీలు సేకరిచడంలో ప్రసాధ్‌రావు పడని కష్టాలు లేవు. అయితే ఇంత కష్టపడి సేకరించిన నాణేలను గుర్తించి వాటికి రక్షణ కల్పించి అంద రికి ఉప యోగ పడేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు.






తనను గుర్తిస్తే చాలు..



నేను 25 ఏళ్లుగా కష్టపడి నాణేలు, కరెన్సీలను సేకరించాను. పది లక్షల విలువ చేసే ఈ ఆస్తిని ప్రభుత్వం కాపాడి అందరికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలి. పురావస్తు శాఖ వారు గుర్తించి వీటిని ఒక మ్యూజియంలో ఏర్పాటు చేయాలి. నేను సేకరించిన కరెన్సీలు, నాణేలను ఒక ఉంచి విద్యార్థులు, యువతకు బావీ తరాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటే అదే పదివేలు.

- డీఆర్‌వీ ప్రసాధ్‌రావు విద్యుత్ శాఖలో ఉద్యోగి.







ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - మహమ్మదాబాద్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నూతన మండల ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం చిన్నాయపల్లి నుంచి మంగంపేట తండాకు రూ.1 కోటి 35 లక్షల వ్యహంతో బీటీ రోడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో గండిడ్ ఎంపీడీవో దేవన్న, మహమ్మదాబాద్ ఎంపీడీవో నరేందర్ రెడ్డి, డీసీసీ ఉపా ధ్యక్షుడు కమతం విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ శాంతి రంగ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.నారాయణ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్



రాఘవేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ చెన్నయ్య,వెంకట్ రాములు, బీసీసెల్ అధ్యక్షుడు బాల ముకుందం, మోహన్, విష్ణువర్ధన్ రెడ్డి, శివకుమార్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ పట్టణంలో ఆదివారం పలు కార్యక్రమాలలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. 21వార్డుల్లో పట్టణంలోని సేల్స్ మ్యాన్స్ అసోసియేషన్ వారి నూతన డైరీ ఆవిష్కరణ చేశారు. క్రికెట్ ఆటలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. 22వ వాస్తవ్యులు బెక్కరీ నాగిరెడ్డి దశదిన కర్మలో ఆయన చిత్ర పటానికి బెకారి అనిత మధుసూదన్ రెడ్డి కలిసి నివాళులర్పించారు.

రైతు భరోసా కోసం ఎదురుచూపులు



నవతెలంగాణ - బాలానగర్

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా రైతుల ఖాతాలో జమ చేస్తామని గత సంవత్సరం ప్రకటించినప్పటికీ నేటికీ రైతు ఖాతాలో జమ చేయకపోవటంతో రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి. భరోసా డబ్బులు వచ్చాయా.. అని రైతులు తమతమ బ్యాంకు లకు వెళ్లి బ్యాంకు అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. మీ ఖాతాలో డబ్బులు జమ కాలేదని చెప్పడంతో రైతులు వెనుతిరిగి వెళ్తున్న పరిస్థితి. ఇంతకు రైతుల ఖాతాలో ప్రభుత్వం రైతు భరోసా జమ చేస్తుందా.. లేదా అనే పరిస్థితి నెలకొంది. ప్రతిరోజు రైతులు తమ మెసేజ్ కోసం వేచి చూస్తున్నారు.. బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఇంతకీ ప్రభుత్వం రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశారా.. వ్యవసాయ శాఖ అధికారులు సమగ్ర సర్వే చేయకపోవడం కారణమా ఇంతకీ రైతు భరోసా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేనా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పు చేసి యాసంగి పంట సాగు చేసినప్పటికీ పెట్టుబడి కోసం రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు పేర్కొంటున్నారు. ఒక్కొక్క గ్రామంలో కేవలం ఒకరికి ఇద్దరికి మాత్రమే బ్యాంకుల్లో రైతు భరోసా జమైనట్లు బ్యాంకు సిబ్బంది పేర్కొంటున్నారు.

చేపల వేటకు వెళ్లి..
వలలో చిక్కుకుని వ్యక్తి మృతి

నవతెలంగాణ నవాబ్ పేట..

మండల పరిధిలోని చౌడూర్ గ్రామ సమీపంలో ఉన్న చెరువులో చేపల వేటకు వెళ్లిన వ్యక్తి వలలో చిక్కుకుని మృతి చెందిన సంఘటన ఆ కుటుంబానికి తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. సంఘటన వివరాల ప్రకారం చౌడూర్ గ్రామానికి చెందిన పిట్టి రమేష్ (33) చెరువులో చేపల వేటకు వెళ్ళి చేపలు పడుతుండగా కాళ్ళకు వల చుట్టుకుని మునిగి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి చనిపోయిన సంఘటన ఆ గ్రామంలో చోటు చేసుకుంది.రమేష్ చెరువులో మునిగి చనిపోయిన విషయం గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు తెలిపి రమేష్ ను వెంటనే చెరువులో నుంచి బయటకు తీసి చూస్తే అప్పటికే మృతి చెందాడని రమేష్ మృతి పట్ల ఎలాంటి అనుమానం లేదని అతని భార్య పిట్ట అనిత స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.ఈ సందర్భంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

కరపత్రాల విడుదల

నవతెలంగాణ - జడ్చర్ల

ఇందిరా పార్క్ వద్ద సోమవారం నిర్వహించే ప్రజా సంఘాల మహాధర్నాకు సంబంధించిన కరపత్రాలను స్థానిక వ్యవసాయ మార్కెట్లో ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసి అందుకు అవసరమైన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రైతుల ఆత్మహత్యలను నివారించడానికి రుణ వియుచన చట్టం చేయాలని , ఉపాధి హామీకి రెండు లక్షల కోట్లు కేటా యిం చాలని, బీమా రంగంలో 100శాతం ఎఫ్ డీ ఐ లను ఎత్తివే యాలని, విద్యుత్ రంగాన్ని ప్రైవేటీ కరించరాదని, కార్మికుల కనీస వేతనాల పెంపుదల 26,000 ఇచ్చే విధంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అమలు చేయాలని, నాలుగు లేబర్ కోర్సును రద్దు చేయాలని ,8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. శ్రీ శిశు సంక్షేమ అభివృద్ధికి కేటాయింపులు నామాత్రంగానే ఉన్నాయని అన్నారు. తెలంగాణ పట్ల రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి గత 11 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వివక్ష కొనసాగుతూనే ఉన్నదని, విభజన హామీలు నెరవేర్చలేదని అన్నారు. వెనుకబడిన జిల్లాలకు ఎటువంటి కేటాయిం పులు లేవని, తెలంగాణకు తలమానికంగా ఉన్న సింగరేణి సంస్థకు కేటాయిం చాల్సిన బొగ్గు బ్లాక్లను వేలం పెడుతూ సంస్థను దివాలా తీయించే ప్రయత్నం చేస్తుందన్నారు. యువత ఉద్యోగ ,ఉపాధి అవకా శాలు కోల్పోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్లో ప్రభుత్వ హామీలకు అనుగుణంగా 6 గ్యారంటీల అమ లు అభివృద్ధి సంక్షేమ పథకాలను తగిన విధంగా బడ్జెట్ కేటాయింపులు చేపట్టాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో యాదమ్మ ,ఆంజనేయులు, శేఖర్ ,లక్ష్మీదేవి, అలివేల ,నరసమ్మ శ్రీనివాస్ ,కుమార్, పరశురాం ,మల్లేష్ ,నాగ సాయిలు పాల్గొన్నారు.



కొత్తరేషన్ కార్డుల కోసం.. తప్పని తిప్పలు



నవతెలంగాణ - బాలానగర్

రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించంతో ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్నట్లు దరఖాస్తుదారులు పేర్కొంటున్నారు. అలాగే దరఖాస్తులు కాకుండా మళ్లీ మీ సేవలో దరఖాస్తులు చేసుకోవాలని చెప్పడంతో అధికారులను సంప్రదించగా మీ సేవలో ఎంటర్ చేసుకోవాలని అధికారులు సూచించడంతో అధికారులు, మీ సేవా కార్యాలయాల చుట్టూ తిరుగుతూ పలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ప్రజలు కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయని మార్పులు చేర్పులు చేసుకోవటమే కాకుండా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం ఇదిగో రేషన్ కార్డులు అదిగో రేషన్ కార్డులు చెప్పటమే తప్పా చేసింది ఏమీ లేదని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పది సంవత్సరాల నుంచి పాత రేషన్ కార్డులోనే నాటి నుంచి నేటి వరకు కాలం గడుపు తున్నామని పేర్కొంటున్నారు. మార్పులు చేపల కోసం కొత్త రేషన్ కార్డుల కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇంతకీ కొత్త రేషన్ కార్డులు జారీ ఎప్పుడు. మీసేవ సిబ్బందిని విచారించగా మాకు ఎలాంటి సమాచారం లేదని తిప్పి పంపిస్తున్నారని దరఖాస్తుదారులు పేర్కొంటున్నారు.

IN THE COURT OF THE M.A.C.T-CUM- XXVII ADDL. CHIEF JUDGE:CITY CIVIL COURT : AT: SECUNDERABAD

O.P.No. 410 of 2024

Between :

U.Lalitha &others .....Petitioners

And

M.Shiva & others ...Respondents

To.

1. M.Shiva S/o Bobbilaiah
Aged about : Major, occ: rider of motor cycle Br.No.TS-08-JB-4490.
R/o.H.No.1-87, Kothakuntapally, Lingal, Nagarkurnool, Telangana,-509401
2. Diravath Srinath Naik
Aged about : Major, occ: owner of motor cycle Br.No.TS-08-JB-4490.
R/o.Plot.No.38, Srinivasa Nagar, Karpa, Medchal dist, Telangana,-500062

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed case against you (Respondent No.1and Respondent No.2) for compensation, and the same is posted for your appearance on 24-02-2025.

You are advised to appear on **24-02-2025** at 10.30 a.m. before the said court either in person or through an Advocate failing which, the case will be decided ex party.

(BY THE ORDER OF THE COURT)

E.BALA KRISHNA,
V. SHANTHI
M.SATHISH KUMAR
K.PRASHANTHI
Advocates

H. No.5-12-186-/8,Mangapuram, H.B. Colony,Moula Ali, Hyderabad – 40
M.No.9849124065
Counsel for Petitioner



డీఏలను వెంటనే ప్రకటించాలి : టీఎస్ యూటీఎఫ్

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య అన్నారు. ఆదివారం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం ఒక డీఏ మాత్రమే ప్రకటించిందని మిగతా పెండింగ్‌లో ఉన్నటువంటి ఐదు డీఏలను, పీఆర్సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి మెడికల్ రియంబర్‌మెంట్, పార్ట్ ఫైనల్, సరెండర్, బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అనారోగ్య బాధ్యత ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కే.జ్యోతి, బి.వెంకటేష్, కోశాధికారి తిమ్మప్ప, కార్యదర్శిలు పి.శ్రీనివాస్ గౌడ్, అరుణ, జి.మురళి, జి.కృష్ణ, జి.చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంకు నిర్మాణానికి శ్రీకారం



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో త్వరలో నిర్వహించబోయే శ్రీ పరమేశ్వర స్వామి జాతర మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం జాతర మైదానం సమీపంలో గల పాత మంచినీటి ట్యాంకును తొలగించి, కొత్త నీటి ట్యాంక్‌ని ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జాతర మైదానంలో చదును చేసే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెంకట నరసింహా రావు, ప్రధాన కార్యదర్శి సాయి వెంకట రాఘవ, ఆలయ కమిటీ సభ్యులు నాగేష్, ఆలయ అర్చకులున్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం : ఎస్సై



నవతెలంగాణ-ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలోని సింగంపేట గ్రామంలో ఆదివారం ఓ ప్రార్థన మందిరంలో సీసీ కెమెరాలు అమరచింత ఎస్సై సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో వివిధ ప్రార్థన మందిరాల నిర్వాహకులకు సమావేశం నిర్వహించడం జరిగిందని, ప్రతి ప్రార్థన మందిరాలలో లాక్ సిస్టం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగిందని, అందులో భాగంగా సింగంపేట గ్రామంలో ఆలయ కమిటీ సభ్యులు చందారూపకంగా అందరూ కలిసి నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నందుకు అభినందనలు తెలిపారు. వివిధ మతాలకు చెందినవారు వారి అభిమానంతో నిర్వహిస్తూ, ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపారు. కార్యక్రమంలో మందిర కమిటీ సభ్యులు సురేష్ బాబు, బాలస్వామి, రాజన్న భాస్కర్, పెద్ద మన్యం తదితరులు పాల్గొన్నారు.

దశదిన కర్మకు హాజరైన రావుల చంద్రశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలోని పాతపల్లి గ్రామంలో ఈ మధ్య కాలంలో మరణించిన మాజీ సర్పంచ్ నాదమయ్య దశదిన కర్మకి మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరై వారి కుమారుడు నగేష్‌ని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చారు. ఏ అవసరం ఉన్న నేనున్నాననే విషయం మరవద్దన్నారు. రావుల వెంట మండల అధ్యక్షులు వనం రాములు, బీఆర్ఎస్ ముఖ్య నాయకు లు కర్రే స్వామి, పెద్దింటి వెంకటేష్, రాజశేఖర్, ఎద్దులసాయి వేణు, రామకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్, బాలస్వామి, అంజి, మధు, గిరి, ఎల్లా రెడ్డి, మన్యం, కురుమయ్య, వెంకటయ్య, శ్రీరాములు, కర్ణాకర్, రామాంజి ఉన్నారు.

రాజావలి ఉర్సు గోడపత్రికల విడుదల



నవతెలంగాణ-ఆత్మకూరు

ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు జరిగే హజరత్ సయ్యద్ షా రాజావలి దర్గా 414వ ఉర్సు ఉత్సవాల పోస్టర్లను అమరచింత ముస్లిం కమిటీ అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్ ఆధ్వర్యంలో దర్గా కమిటీ సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14వ తేదీ రాత్రి వేండి దర్గాతో గంధోత్సవం, 15వ తేదీ ఉర్సు ఉత్సవాలు, చాదర్ ఊరేగింపు, హైదరాబాద్ వారిచే కవ్వాలి, 16 తేది భారత్ ఫాతిహా, షాద్‌నగర్ వాస్తవ్యులు ఖాదర్ గోరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కుల మతాలకతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి ఏడాది మాదిరిగా ఈసారి కూడా రాజావలి దర్గా ఉర్సు ఉత్సవాలను జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో దర్గా కమిటీ నిర్వాహకులు ఖాజా హుస్సేన్, రఫీ, కాసిం, మోహిన్, ఖదీర్, తౌఫిక్, షేక్ పాషా, అశ్ఫక్, దిలీప్, ఇంతియాజ్, సుల్తాన్, పోసిరి గారి విష్ణు ఉన్నారు.

బలహీన వర్గాలకు న్యాయం చెయ్యాలి

- ఏ.మల్లేష్ గౌడ్



నవతెలంగాణ-ఆత్మకూరు

బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఆత్మకూర్ మండల బీసీ పొలిటికల్ జేఏసీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నంచెర్ల అక్కల మల్లేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014 సమగ్ర కుటుంబ సర్వేలో చేసినప్పుడు బీసీ సామాజిక వర్గ ప్రజలు 51శాతం ఉన్నది. ప్రస్తుత సర్వేలో 46శాతానికి ఎట్లా తగ్గిందని బీసీ ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో 96.9శాతం సర్వే జరిగిందని ప్రభుత్వ ప్రజాప్రతినిధులు తెలుపుతున్నారు. 150 ఇండ్లకు 10 మంది ఎమ్యూనలేటర్ ఒక అబ్జర్వర్ ఏర్పాటు చేసి 50 రోజుల సర్వే చేసి ప్రజల ముందు ఉంచారని, ఇందుకు కష్టపడిన అధికారులను అభినందించాల్సిన అవసరం ఉందని, తెలుపుతూ సర్వే ఏదైనా రాష్ట్రంలో ముదిరాజ్ బిడ్డలు అత్యాధికమనీ సమాచారం. సర్వే అనంతరం బీసీ ప్రజల పక్షాన మాట్లాడిన నాయకులకు బీసీ ప్రజలు అండగా ఉంటారని, బీసీ ప్రజల్లో సంఖ్య తగ్గడాని గల కారణాలపై పున: పరిశీలించి బలహీన వర్గాలకు న్యాయం చేయాలని కోరారు. సర్వే ద్వారా బీసీ ప్రజల ఆర్థిక స్థితి గతులను ఏ విధంగా మార్చబోతున్నారు. ఎలాంటి ప్రణాళికలు రూపొందించి కుల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో న్యాయం చేయాలని కోరారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే జీఎంఆర్



నవతెలంగాణ-మదనాపురం

దేవరకద్ర నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మదనాపురం మండలంలోని గోవిందహళ్లి గ్రామం వరకు ఏర్పాటు చేసిన బీటీ రోడ్డును ఆదివారం ప్రారంభించారు. అనంతరం మదనాపురం మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ సోదరులు తీసుకున్నటువంటి నూతన ద్విచక్ర వాహనాలను ఎమ్మెల్యే జీఎంఆర్ నడుపుతూ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త, నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొన్నూరు శరత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జల నాగన్న, గోవిందహళ్లి గ్రామ అధ్యక్షులు వెంకటేష్, దంతనూరు గ్రామ అధ్యక్షులు ఉప్పరి వెంకటన్న, ఆయా గ్రామాల నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం కృషి

- రాష్ట్ర ఆబ్కారి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ-వనపర్తి రూరల్

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు, గ్యారంటీల అమలుతోపాటు గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తుందని రాష్ట్ర ఆబ్కారి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలంలోని పలు గ్రామాలలో వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డితో కలిసి 18.71 కోట్ల నిధులతో బీటీ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, సహాపల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని, గ్రామాలలో మౌలిక వసతుల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యం, రోడ్డు రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా జీవన ప్రమాణాలు సుస్థిరమవుతున్నాయన్నారు. ఎమ్మెల్యే మెగారెడ్డి మాట్లాడుతూ వచ్చే డిసెంబర్ చివరినాటికల్లా పెండింగ్ పనులు లేకుండా అభివృద్ధి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పెద్దమందడి మండల పరిధిలోని చిలుకటొనిపల్లి గ్రామంలో 9.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం వెల్టూరు గ్రామపంచాయతీలో పదేని లక్షల వ్యయంతో నిర్మించిన డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. గట్ల ఖానాపూర్‌లో 3.20 కోట్ల వ్యాయం నిర్మించనున్న అల్వాల్ మంగంపల్లి బీటీ రోడ్డు, 10 లక్షల వ్యాయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 4.5 కోట్ల అంచనా వ్యయంతో అమ్మ పల్లె నుంచి పెద్దమందడి వయ సోలార్ ప్లాంట్ వరకు వేయనున్న బీటీ రోడ్డు పనులకు, గ్రామంలో 10 లక్షలతో సీసీ రోడ్ పన్నులకు మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేలు శంకుస్థాపన చేశారు. మదిగట్ల గ్రామ పంచాయతీలో 15 లక్షల వింత నిర్మించిన సీసీ రోడ్డుకు వీర



శంకుస్థాపన చేశారు. మోజర్ల గ్రామపంచాయతీలో అంబేద్కర్ విగ్రహానికి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. మోజెర్ల గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవాలయంలో రూ.5లక్షల వ్యయంతో నిర్మించిన కామన్ సెంటర్‌ను ప్రారంభించారు. అల్వాల గ్రామపంచాయతీలో అల్వాల్ నుంచి పెద్దమందడికి 4.75 కోట్ల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డు, గ్రామపంచాయతీలో రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్న జాయింట్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం చిన్నమందడి గ్రామపంచాయతీలో 10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, ఐదు లక్షల వ్యాయంతో నిర్మించను న్న డ్రైన్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. వీరయ్యపల్లి గ్రామంలో రూ.10లక్షలతో నిర్మించనున్న డ్రైన్, సీసీ రోడ్డు పనులకు ఆర్డీఓ, గ్రామ రాజకీయ నాయకులతో కలిసి శంకు స్థాపన చేశారు.

పామిరెడ్డి గ్రామపంచాయతీలో 20లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల, డ్రైన్, పనులకు శంకు స్థాపన చేశారు. పామిరెడ్డిపల్లి, జంగమయ్యపల్లి, బలిజపల్లి గ్రామాలలో రూ.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనలకు భూమి పూజ చేశారు. జంగమయ్యపల్లి నుంచి ముమ్మాయపల్లి వరకు రూ.1.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

దొడగుంటపల్లి గ్రామపంచాయతీలో రూ.10లక్షలతో నిర్మిం చనున్న సీసీ రోడ్డు డ్రెన్ పనులకు శంకుస్థాపన చేశారు. అంకాయపల్లి తండా నుంచి దొడ గుంటపల్లి వరకు 1.20 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదే విధంగా అంకాయపల్లి తండాలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పెద్దమందడిలో రూ.5లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జగత్‌పల్లి గ్రామ పంచాయతీలో రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రెన్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మణిగిల్ల గ్రామపంచాయతీలో 10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రెన్ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమం లో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పెద్దమందడి ఎమ్మార్వో సరస్వతి, ఎంపీడీవో సద్గుణ, సింగిల్ విండూ డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ డీజీ లక్ష్మీనారాయణ, ఏఈలు, ప్రజా ప్రతినిధులు ఇతర అధికారులు తదితరులున్నారు.

ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభం



నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా, పరిధిలోని పెద్దమందడి మండలం దొడగుంటపల్లి, చిన్న మందడి గ్రామలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి నేతృత్వంలో ప్రారంభించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక రైతు తమ పాడి పశువులకు ప్రతి సంవత్సరం ఒక లేత దూడలు సంతాన ఉత్పత్తిని పెంచుకోవాలని సూచించారు. అంతరించిపోతున్న పశువర్ధక శాఖను బలోపేతం చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందని సంవర్ధక శాఖకు పూర్వ వైభవం తీసుకు రావడం జరుగుతుందన్నారు. పశుసంవ ర్ధక అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇస్తూ పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా వెంటనే తగిన చికిత్సలు అందించాలని ఆయన సూచించారు. పశువులకు నట్టల నివారణకు అందిస్తున్న మందులను సకాలంలో పశువులకు వేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ సరోజ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సూరి శారదమ్మ, డాక్టర్ వెంకటేశ్వర్లు, అధికారులు డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ గణేష్, సురేష్, పామురెడ్డిపల్లి పశువైద్య కేంద్రం జగదీష్‌కుమార్, పశు వైద్య సిబ్బంది రాజేష్, కొండన్న, ఇందిరమ్మ, గోపాలమిత్ర సంఘం నాయకులు రాఘవేందర్‌రెడ్డి, నరసింహ, రవికుమార్, సూపర్వైజర్ జయసింహ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-వనపర్తి రూరల్

పీఆర్‌టీయూ టీఎస్ వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంఘ వ్యవస్థాపకులైన సామల యాదగిరి పుట్టిన రోజును పురస్కరించుకొని 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వనపర్తి జిల్లా అధ్యక్షులు బౌద్ధారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుర చంద్రశేఖర్‌లు యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పీఆర్‌టీయూ టీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరితో పాటు మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి సంఘం ఆవిర్భావం దీనివలన ఉపాధ్యాయులకు సాధించిన పనుల గురించి, జీవోలు, సంఘం అభివృద్ధి గురించి వారు మాట్లాడారు. సంఘ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న మాజీ పీఆర్‌టీయూ బాధ్యులు శేఖర్, సత్యనారాయణ, వెంకట్రామిరెడ్డి, శేఖర్, శివారెడ్డిలను శాలువాల, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, రాష్ట్ర జిల్లా బాధ్యులు, సంఘ శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ-ఆత్మకూరు

సీపీఐ(ఎం) రిలే దీక్షలు 2వ రోజు అమరచింత మండలకేంద్రంలో ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దుంపాయి కుంటలో గుడిసెలు వేసుకున్న లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలనే డిమాండ్‌తో కొనసాగినాయి. దీక్షలను సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బీఎస్.గోపి దీక్షలో కూర్చున్న వారికి పూల మాలలు వేసి ప్రారంభించారు. సీపీఐ(ఎం) మండల నాయకులు ఎస్.అజయ్ అధ్యక్షతన నిర్వహించారు. దీక్షలో కూర్చున్న వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బి.వెంకటేష్, కె.అంజి, మహమ్మద్, ఈశ్వరమ్మలు పూల మాలలతో కూర్చున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపి, జిల్లా కమిటీ సభ్యులు ఆర్ఎస్.రమేష్, ఎస్.అజయ్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌ఈ.శ్యామ్ సుందర్‌లు ప్రసంగిస్తూ.. 1997లో అప్పటి మాజీ ఎమ్మెల్యే దయాకర్ రెడ్డి ఉన్నప్పుడు 300మంది పేదలకు పట్టాలు ఇచ్చి 27ఏండ్లు అవుతున్న పొజిషన్ చూపెట్టక పోవడంతో గత రెండున్నర సంవత్సరాల నుంచి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దుంపాయికుంటలో గుడిసెలు వేసుకొని పోరాటం చేస్తూన్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికు విన్నవించినా, ప్రస్తుత ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ఎన్నోసార్లు సమస్యను విన్నవించినా పెడ చెవిన పెడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే, కలెక్టర్, ఎమ్మార్వోల నిర్లక్ష్యంతో విసుగుచెంది. ప్రత్యక్ష పోరాటంలో భాగంగా 8, 9వ తేదీలలో రిలే దీక్షలు 10న తహసీల్దార్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చామని తెలిపారు. వెంటనే కొత్త పట్టాలు ఇచ్చి పొజిషన్ చూపాలని, అక్కడే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తిరుమల, శ్రీను, మంజుల, మహిముదా, అంజి, పెంటన్న, మసన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలో సోమవారం మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేశం నాగరాజు గౌడ్ నేటి మధ్యాహ్నం 3గంటలకు మండల తహసీల్దార్ కార్యాలయం నందు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్, చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వస్తున్నట్లు అమరచింత మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి, అరుణ్ కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమానికి పట్టణ, గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సీసీ కెమెరాలు ఏర్పాటుపై అవగాహన



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల, కత్తిపల్లి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్సై నరేందర్ పేర్కొన్నారు. కతేపల్లీ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి గ్రామస్తులతో మీటింగ్ ఏర్పాటు చేయగా గ్రామస్తులు తమ గ్రామంలో 15 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాలు ఏర్పాటుతో, ప్రజల రక్షణకు తోడ్పడతాయని ఇలాంటి దొంగతనాలు గాని అవాంఛనీయ సంఘటనలు గాని జరిగినట్లయితే వెంటనే దోషులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేయుటకు వీలుగా ఉంటుందని వారికి వివరించారు. కత్తెపల్లి గ్రామస్తులు 30వేల రూపాయలను చందాగా అందజేయడం జరిగింది. రేచింతల గ్రామంలో కూడా గ్రామస్తులతో సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి మీటింగ్ నిర్వహించారు. గ్రామస్తులు తమ గ్రామంలో 16 సీసీ కెమెరాలు ఏర్పాటు కొరకు ముందుకు రావడం జరిగింది. ఈ సందర్భంగా కొందరు గ్రామస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం తమవంతుగా 70 వేల రూపాయలను చందాగా అందజేయడం జరిగిందని ఎస్సై పేర్కొన్నారు.

ఘనంగా యాదగిరి సంస్కరణ సభ



నవతెలంగాణ-ఆత్మకూరు

సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు యాదగిరి సంస్కార సభ అమరచింత పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి హనుమంతు మాట్లాడుతూ అమరజీవి, ఆచరణ వాది కె.యాదగిరి అని, విప్లవోద్యమ కార్యశీలి అని ఆయన స్ఫూర్తితో బలమైన విప్లవోద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. అమరచింతలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంతా ఆధ్వర్యంలో సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరి విప్లవోద్యమ నిర్మాణంకు పునాదులు వేసిన మూల స్తంభంలాంటి వాడు అన్నారు. అనేక మంది కార్యకర్తలను తీర్చిదిద్ది అందరికీ ఆదర్శంగా నిలిచాడన్నారు. పెత్తందారుల దోపిడీకి వ్యతిరేకంగా బలమైన విప్లవ పోరాటాలను నిర్మించిన కమ్యూనిస్ట్ యోధుడని కొనియాడారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాణంకు కృషి చేసాడని ఆయనను స్మరించుకోవడం అంటే విప్లవ పోరాటాలను నిర్మించాడమే ఆయన లక్ష్యమన్నారు. నేటి యువతకు ఆదర్శంగా యాదగిరి అన్న ఆదర్శంగా నిలిచాడని, ఆయన పోరాట వారసత్వాన్ని కొనసాంచాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ప్రసాద్, డివిజన్ కార్యదర్శి బోయిన్‌పల్లి గణేష్, మండల కార్యదర్శి కె.రాజన్న, మండల కమిటీ సభ్యులు కురుమన్న, ఆశన్న, గ్రామా నాయకులు భక్తి, జిలాని, నాయకులు రమేష్, మురళి, మనివర్ధన్, ఎసన్న పాల్గొన్నారు.

ఉపాధి హామీ గ్రామసభలు



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని బొల్లంపల్లి, పోచమ్మ గడ్డ తండాలలో ఆదివారం జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాలలో నిర్వహిస్తున్న పనులపై సామాజిక గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో కూలీలు చేసిన పనుల వివరాలను గ్రామసభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శిలు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్, అధికారులు పాల్గొన్నారు.


శివ స్వాములకు అన్నదానం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ జన్మదినం సోమవారం సందర్భంగా మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామ నాయకులు ఎండీ నిరంజన్, ఎండీ ఖాజా, ఎండీ ఇంతియాజ్ కలసి శివ స్వాములకుఅన్నదానం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సింగిల్ విండో డైరెక్టర్ డి.బాలస్వామి, మాజీ ఎంపీటీసీ డి.రవి కుమార్, గంట్రావుపల్లి మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, గ్రామ నాయకులు వి.భాలింగా చారి, జి.నాగేంద్రం హాజరయ్యి వారికి బిక్ష పెట్టి సేవ చేశారు. వీరితోపాటు అన్నదాతలు ఎండి.నిరంజన్, ఎండి.ఖాజా, ఎండి.ఇంతియాజ్, ముచ్చపోతు శంకర్, ఇరుగదిండ్ల మల్లేష్, మద్దని సాయి, ఎస్.తిరుపతయ్య తదితరులు కలసి శివ స్వాములకు అన్నదానం చేశారు.

జూరాలకు స్వల్పంగా చేరుతున్న నీటి ప్రవాహం



నవతెలంగాణ-ఆత్మకూరు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఆదివారం ఉదయం నాటికి స్వల్పంగా నీరువైతే చేరుతున్నది. 2.032 క్యూసెక్కుల నిర్వచి చేరుతున్నది. దీనితో ప్రాజెక్టు మొత్తం నేటి సామర్థ్యం 9.657 టీఎంసీలకు గాను 2.960 టీఎంసీలుగా ఉన్నది. 88 క్యూసెక్కులు ఆవిరి అవుతున్నది. మొత్తం అవుట్ ఫ్లో 88 క్యూసెక్కులగా ఉన్నది ఉన్నది. ఇదివరకు జూరాల ప్రాజెక్టు పరిధిలో పంటలు పండించే రైతుల దృశ్య ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, జి.మధుసూదన్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, టి.మెగా రెడ్డి మొదలగువారు కర్ణాటక రాష్ట్రం ముఖ్యమంత్రిని కలిసి ఆరు టీఎంసీల నీరు జూరాల ప్రాజెక్టుకు వదలాలని కోరగా, అందుకు ఆ రాష్ట్ర మంత్రి 4 టీఎంసీలు ఇవ్వడానికి అంగీకరించారు. ఆదివారం అన్ని కెనాలకు నీళ్ల బంద్ చేయడం జరిగిందని ప్రాజెక్ట్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | ఫిబ్రవరి 10, 2025 | www.navatelangana.com

విద్యార్థుల ఉత్తీర్ణతస్థాయిపై దృష్టి సారించాలి



నవతెలంగాణ- కోడేరు

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను ఆదివారం మోడల్ స్కూల్ ఆడిషన్ డైరెక్టర్ శ్రీనివాసచారి, డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్, ఏఎమ్‌ఓ రవికుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు ఉత్తీర్ణతస్థాయిని మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ప్రతిరోజు క్రమశిక్షణతో ఉపాధ్యాయులు బోధించిన అంశాలను తప్పక నేర్చుకుని ఉత్తీర్ణతస్థాయిని పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలను చేశారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కే.రాఘవేంద్ర, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

బంగారు మంగళసూత్రం, పుడక సమర్పణ



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని పాలెం అలర్మేల్ మంగ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలోని అమ్మవారిని అలకరించేం దుందుకు గ్రామానికి చెందిన ఓరుగంటి ఆనంద్, రజిత దంపతులు ఆదివారం ముడుపుగా బంగారు మంగళసూత్రం, ముక్కు పుడక అలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజాచార్యులకు అందజేశారు. స్వామి వారిని మొక్కుకున్న మొక్కు తీర్చడంతో ముడుపు చెల్లించుకున్నట్లు ఆనంద్ సంతోషం వ్యక్తం చేశారు. ముడుపుగా అందజేసిన కానుకల విలువ రూ.37వేలు ఉంటుందన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు ఆలయ అర్చకులు జయంత్, శుక్లా, చక్రపాణిలు అందజేశారు.

గణేష్ కుటుంబానికి స్నేహితుల భరోసా..

- రూ.3,24,500 వేల ఆర్థిక సహాయం



నవతెలంగాణ-వెల్దండ/ వంగూరు

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన శ్యాంపూరి గణేష్ కుటుంబానికి తనతో పాటు చదువుకున్న స్నేహితులు భరోసాగా నిలిచారు. తనతోపాటు వంగూరు మండల కేంద్రంలో పదవ తరగతి చదివిన తోటి స్నేహితులు తమ వంతుగా రూ.1.57 లక్షలు, ఇంటర్మీడియట్ స్నేహితులు రూ.17,500, పీజీ స్నేహితులు రూ.30 వేలు సమకూర్చి ఆదివారం కొట్ర గ్రామంలోని గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం గణేష్ భార్య శివలీలకు అందజేశారు. అలాగే కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామానికి చెందిన గణేష్ స్నేహితులు రూ.1.20 లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ.. తమ విద్యా వ్యాసంలో తమతో పాటు చదువుకున్న గణేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని, గణేష్ కుటుంబానికి స్నేహితులుగా మేము ఎల్లవేళలా అండగా ఉంటామంటూ గణేష్ కుటుంబానికి వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గణేష్ స్నేహితులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభం



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని గొరిట గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంటనే సీసీ రోడ్డు కోసం ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద రూ.13 లక్షలు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి ఎప్పటికీ రుణపడి ఉంటామని వారు తెలిపారు.

బాటసారికి నంది అవార్డు



నవతెలంగాణ- బిజినేపల్లి

తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో గుర్తింపుకి సేవకు పట్టాభిషేకం చేసి నేడు త్యాగరాయ గాన సభ చిక్కడిపల్లి, హైదరాబాద్‌లో నిర్వహించిన పురస్కారల ప్రధానోత్సవంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా, బిజినపల్లి మండలం, వెల్గొండ గ్రామానికి చెందిన కవి, రచయిత ముంపు బాధితుల నాయకుడు ఫౌండర్ ఆఫ్ వెల్గొండ తాండ వాఘ్ బాటసారి వరించింది ముంపు బాధితుల సమస్యలు 5 ఎండ్లుగా పోరాటం చేస్తూ అన్ని తన భుజంపై వేసుకొని సర్వము కోల్పోయిన బాధితులకి ఒక దగ్గర చేర్చి ఊరిని నిలబెట్టి కొత్త తాండ నిర్మాణానికి, మౌళిక సదుపాయాలు సమాకుర్చడంలో ముందు ఉండి నడుస్తున్నారు. తాండ అభివృద్ధి వైపు నడిపిస్తున్నారు. బాటసారి కృషి చేసినందుకు బంగారు నంది అవార్డు పురస్కారనికి ఎంపిక చేసి గౌరవ బీజేపీ బీజేవైఎమ్ రాష్ట్ర అధ్యక్షులు సామెల్, గౌరవ పెద్దల చేతుల మీదుగా పురిస్కారన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అంతర్జాతీయ తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ యువి రత్నం, ధానాశి ఉషారాణి ఈ పురస్కారానికి ఎంపికైనందుకు ధన్యవాదాలు తెలిపారు.జిల్లా వివిధ పార్టీ నాయకులు, సంఘ నాయకులు, ఉపాధ్యాయలోకం ప్రజలు హర్షం వ్యక్తం చెస్తూ బాటసారి అభినందనలు తెలిపారు.

నేటి నుంచి నటన నివారణ మందుల పంపిణీ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

నేటి నుంచి అనగా 10వ తేదీ నుంచి మండల కేంద్రంలో నటల నివారణ మాత్రను పంపిణీ చేయుచు న్నట్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్‌ఓ జి.వి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాలు గల ప్రతి వ్యక్తి నక్కల నివారణ మందులను తీసుకొని ఆరోగ్య వంతులు గా ఉండాలని ఇట్టి సదా అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.


మిజోరం సెంట్రల్ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి



పెద్దకొత్తపల్లి : మిజోరం సెంట్రల్ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా మండల కేంద్రానికి చెందిన డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి విధులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన రైతు కుటుంబానికి చెందిన మంజుల, యాదగిరి రెడ్డి దంపతుల తనుడైన డాక్టర్ రాజశేఖర్ రెడ్డికి మొదటి నుంచి విద్య పట్ల ఆసక్తి కలిగి ఉండడంతో తల్లిదండ్రులు వ్యాయాప్రయాసాలకు లోపడకుండా కష్టపడి చదివించారు. తల్లిదండ్రుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని చదువుపై శ్రద్ధ పెట్టి కష్టపడి చదివి ఉన్నతస్థాయికి దిగారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో సోషియాలజీ విభాగంలో డిగ్రీ, పీజీ, ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తి చేసి గౌతమ్ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెషనర్‌గా విధులు నిర్వహించారు. అక్కడ వ్యవసాయ పరిశోధనలో సంబంధిత మార్పులను, గ్రాందిన జీవన విధానాల్లో రాష్ట్ర ప్రభావం అర్థం చేసుకోవడంలో తనతోపాటు ఉన్న పరిశోధన ప్రొఫెసర్ పుట్ట ప్రసాద్ సహకారంతో మార్పులను గుర్తించి తెలియపరచడంలో విజయ కుతికుతులయ్యారు. ఇప్పుడు మిజోరాం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నందుకు తాము కష్టపడి చదివించిన చదువుకు పేరు ప్రతిష్టలు తెచ్చినందుకు గర్వంగా ఉందని తల్లిదండ్రులు గర్వించారు. ఆదేవిధంగా గ్రామ, మండల ప్రజా ప్రతినిధులు, తనతో పాటు చదువుకున్న గ్రామ యువకులు అభినందించారు.

పైసలిస్తేనే పనులు..

- సమయపాలన పాటించని రెవెన్యూ అధికారులు, సిబ్బంది
- రిజిస్ట్రేషన్‌ల కోసం ఎదురుచూపులు



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమే లుతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి పనికి రేటు తప్పనిసరి అని ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. 27 గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలతో పాటు భూములు కొనుగుళ్లు చేసిన వారు ప్రతినిత్యం భూముల రిజిస్ట్రేషన్లు, ఆర్‌ఓఆర్, పహాని నోపిటి, కళ్యాణ లక్ష్మి, లీగల్లీయర్ లాంటి పనులు జరగాలంటే కచ్చితంగా ముడుపులు చెల్లించాలి లేదంటే ప్రతిరోజు కార్యాలయం చుట్టూ చెప్పులు తిరిగేలా ప్రదక్షణలు చేయాలని ప్రజలు వాపోతున్నారు.

పంచనామ పేరుతో వసూళ్లు..

కళ్యాణ లక్ష్మి, లిగల్లీయర్, జనన, మరణ ధ్రువీకరణ పత్రం, భూముల పెండింగ్ పనులు తదితర పనులు చేయాలంటే విధులు నిర్వహిస్తున్న అధికారి భారీ వసూళ్లకు పాల్పడుతున్నట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. కళ్యాణ లక్ష్మి పంచనామ నిర్వహించాలంటే రూ.2వేల నుంచి రూ.10వేల వరకు వసూళ్ల కు పాల్పడుతున్నట్లు బహిరంగ ఆరోపణలు రేకెత్తుతున్నాయి. ముగ్గురు మినహా మిగతా స్టాఫ్ కూడా అదే దారిలో వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు.

నేరుగా తహసీల్దారే వసూళ్లు..

భూముల రిజిస్ట్రేషన్లు తర్వాత నేరుగా తహసీల్దర్ వసూలు చేస్తున్నారని బాధితులు మండిపడుతున్నారు. డైరెక్ట్ పేపర్‌పై ఇంత ఇవ్వాలని రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే వేళల్లో చాలాన్లు ప్రభుత్వానికి కట్టిన తర్వాత కూడా అక్రమ వసూళ్లు తప్పడం లేదని నిరుపేద రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజావాణికి మంగళం..

ప్రతి సోమవారం మండల కేంద్రంలోని తహసీ ల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజా సమస్యల కోసం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని మరిచి దానికి మంగళం పాడుతున్నారు. దీంతో ప్రజలు సమస్యలు ఎక్కడ చెప్పుకోవాలో అర్థం కాక జిల్లా కేంద్రంలోని ప్రజావాణికి బారులు తీరుతున్నారు. స్థానికంగానే ప్రజావాణి ఏర్పాటు చేసి ఎమ్మార్వో స్థాయిలోని ప్రజా సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కరిస్తే ప్రజలకు విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆ దిశగా ఉన్నతాధికారులు ఆలోచిం చి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.



ప్రతి పనికి పైసలు వసులు చేస్తున్నరు..



ప్రతి పనికి వసూళ్లకు పాల్పడుతూ రెవెన్యూ అధికారులు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అవినీతి అధికారుల భరతం పట్టాలి. ఉన్నతాధికా రులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి.

- తోళ్ళ మహేష్ యాదవ్, ఉప్పునుంతల.

వసతులు శూన్యం..

వివిధ పనులపై వచ్చే ప్రజలకు సరిపడా కుర్చీలు లేక బయట చెట్ల కింద రోడ్లపై కూర్చుంటున్నారు. అదేవిధంగా మహిళలకు మూత్రశాల లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చర్చించుకుంటున్నారు. సరిపడా ఆదాయం ఉన్న వసతులు లేకపోవడంపై సర్వత్ర చర్చనీయంగా మారింది.

పవర్ పోతే పనులు బంద్..

ప్రతిరోజు 10 నుంచి 30 స్లాట్లు బుక్ అవుతున్న ఆదాయం లక్షల్లో వస్తున్న వసతులు కల్పనలో వెనకడుగు వేస్తున్నారు. పవర్ పోతే పనులు ఆపేస్తున్నారు. బ్యాటరీలను కూడా ఏర్పాటు చేసుకోలేని నిర్లక్ష్యంలో అధికారులు ఉన్నారని చర్చలు జరుగుతున్నాయి. పవర్ పేరుతో పనులు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేశాం..!

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- 10 ఏళ్ల అధికారంలో ఉండి ఏం చేశారో ప్రజలకు చెప్పండి
- 23 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేశాం



నవతెలంగాణ-కల్వకుర్తి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏడాదిలోపే నూటికి నూరు శాతం అమలు చేశామని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆర్థికంగా తెలంగాణ రాష్ట్రం వెనుకబడి ఉన్నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు రుణమాఫీ, రైతు భరోసా, ఇంద్రమైండ్లు తదితర పథకాలను అమలు చేశామన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న మాజీ సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయలేదని ఎమ్మెల్యే ఆదివారం నవతెలంగాణతో మాట్లాడారు. ఏడాది క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా దాదాపు రూ.23వేల కోట్లతో రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ చేసి దేశంలోని చరిత్ర సృష్టించామన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని గుర్తు చేశారు. అదేవిధంగా గ్యాస్ సబ్సిడీ పేరుతో ప్రజలకు రూ.500 బెనిఫిట్ చేశామన్నారు. దేశ చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కుల గణన చేసి బీసీలకు సముచిత న్యాయం కల్పించేందుకు ప్రయత్నం చేస్తున్నామని గుర్తు చేశారు. రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు రూ.12వేలు అందించిన ఘనత మాదేనన్నారు. రైతు కమిషన్, విద్యా కమిషన్ ఏర్పాటు చేసి వ్యవస్థలను బాగుపరిచేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. రైతు కూలీలకు సైతం రైతు భరోసా ఇస్తున్నామని, సన్నాలకు 500 బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోని 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ అయినా వేశారా అంటూ ప్రశ్నించారు. ఉద్యోగాల కల్పనా కోసం రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించిందన్నారు. గ్రూప్-1 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసి వారి ఆకాంక్ష నెరవేర్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం రైతుల కోసమే రూ.55 వేల కోట్లు ఖర్చు చేసి అనేక పథకాలను అమలు చేశామన్నారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పని చేసిన కవులు, కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందన్నారు. సంక్షేమ హాస్టళ్లలో నివసిస్తున్న విద్యార్థుల కోసం 40శాతానికి పైగా మెస్ ఛార్జీల్ పెంచిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తొలిసారి దావోస్‌లో పర్యటించి రూ.2,20,000 కోట్ల పెట్టుబడులు రాబట్టాడన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం దాదాపు రూ.20 కోట్లు మంజూరు చేయించారని చెప్పారు. వివిధ శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటి తారీఖున వేతనాలు వారి ఖాతాలలో జమ చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కోసం వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించి ప్రజలకు మేలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 55 వేల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని గుర్తు చేశారు. రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇల్లు తదితర సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఏడాది కాలంలోని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తే ప్రజలను ప్రతిపక్ష పార్టీల నాయకులు తప్పుదారి పట్టిస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో చేపట్టని అభివృద్ధి కార్యక్రమాలను కేవలం ఏడాదిలోనే చేసి ప్రజలకు మేలు చేశామని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు.

రైతుల సంక్షేమం కోసం ఏడాదిలోనే రూ.55 వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతినెల వడ్డీ చెల్లిస్తుందని ఇప్పటికే రూ.6వేల కోట్లకు పైగా వడ్డీ రూపంలో చెల్లించామని గుర్తు చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు వీటి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఆయన గుర్తు చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-తెలకపల్లి

మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2001-2002 సంవత్సరానికి పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా పాల్గొన్న అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు రుక్మ రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఇన్ని సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఆనందదాయకమని ఇలా కలుసుకుంటూ అందరూ కలిసి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తమ బ్యాచు విద్యార్థి ఏ బాలస్వామికి ఫిట్స్ వ్యాధి బారిన పడడంతో తోటి విద్యార్థులు అంత కలిసి అతని కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు నరహరి, సుగుణ, కార్యక్రమ నిర్వాహకులు టి.చంద్రశేఖర్, ఎం.సంతోష్, ఎం.శివ ప్రసాద్, యు.రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డును సైన్స్ ఫిక్షన్ రచయిత ప్రతాప్‌కు బహుకరణ



నవతెలంగాణ-బిజినేపల్లి

సైన్స్, సాహిత్యంలో రెండు దశాబ్దాలుగా వివిధ రచనల ద్వారా సైన్స్‌లోని నిగూడ అంశాలను విశ్లేషణాత్మకంగా పరిశోధిస్తునందుకు ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డును సాహితీవేత్త డాక్టర్ ప్రతాప్ కౌటిళ్య అందుకున్నట్లు ఆదివారం అయన తెలిపారు. ప్రతియేటా డాక్టర్ చిన్నారావు వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అందించే ఈఆవార్డును ప్రతాప్ కౌటికల్ సైన్స్‌ చేసిన కృషిని గుర్తించి ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డుల ప్రధానోత్సవం చేసి ప్రశంస పత్రం, మెమోంటో అందజేసి ప్రొత్సహిస్తున్నట్లు సంతోషం వ్యక్తం చేశారు. వరుసగా రెండో ఏడాది కూడా ఈ ఆవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని, ఆవార్డు ఇచ్చి సత్కరించిన నిర్వహకులు డాక్టర్ దోమన చిన్నారావు. డాక్టర్ అలపాటిలకు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ స్థాయి ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు అందుకున్న ప్రతాప్ కౌటిళ్యను తెలంగాణ రాష్ట్ర మల్టీ జోనల్ ఉన్నత విద్యా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డీఎస్ఆర్ రాజేందర్ సింగ్, కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు సునీత, ఎస్వీ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, గ్రామస్తులు అభినందించారు. పాపులర్ సైన్స్‌ అయన చేసిన రచనలు ఎంతో ఆలోచనలను రేకెత్తించేవిగా, నూతన ఆవిష్కరణలకు మార్గదర్శంగా, రాబోయ్యే కొత్త తరాల శాస్త్రవేత్తలకు ఈయన సైన్స్ పిక్షన్ రచనలు ఎంతో ఉపయోగపడుతాయని మల్టి జోనల్ ఉన్నత విద్యా జాయింట్ డైరెక్టర్ డీఎస్ఆర్ రాజేంద్రసింగ్ కొనియాడారు. భవిష్యతుల్లో సైన్స్‌ మానవాళికి ఉపయోగపడే ఎన్నో రచనలు ఆవిష్కరణ చేయాలని కోరారు.

పాత ఎంపీడీవో కార్యాలయంలో అగ్ని ప్రమాదం

- మంటల్లో దగ్ధమైన పాత దస్త్రాలు
- మంటలు ఆర్పుతుండగా బయటపడ్డ శవం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రంలోని పాత ఎంపీడీవో కార్యాలయం (ఒకప్పటి బ్లాక్ కార్యాలయం)లో ఆదివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సాయంత్రం వేళ నిప్పు అంటుకొని పాత భవనం లోపలి నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగడాన్ని అటుగా వెళ్ళిన స్థానికులు గమనించి పోలీసులకు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఎస్ఐ కె.శ్రీనివాస్ సమాచారంతో అగ్నిమాపక శాఖ అధికారులు వెంటనే మంటలను అర్పివేసి మరింత నష్టం జరగకుండా మంటలను నివారించారు. మంటలు పూర్తిస్థాయిలో ఆర్పే క్రమంలో కాలి బూడిదైన శవం కనిపించడంతో భయాందోళన గురై తిరిగి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరు కున్న ఎస్సై మంటల్లో కాలి బూడిదైనా శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన షార్ట్ సర్క్యూట్‌తో లేక ప్రమాదవశాత్తు జరిగిందా అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇక్కడ అసాంఘిక కార్యక్రమాలు నడుస్తున్నట్లు పై అధికారు లకు తెలియజేసిన నిమ్మకు నిరీత్తినట్లు ఉండడం వల్ల ఈరోజు ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఇట్టి విషయంపై ఎంపీడీవో కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ సుదీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

నేడు వాలీబాల్ కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని దేవుని తిరుమలాపూర్ గ్రామంలో జరుగుతున్న జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా నేటి నుంచి అనగా 10 తేదీ నుంచి 12వ తేదీ వరకు వాలీబాల్ కబడ్డీ పోటీలను మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బాలింగాచారి, గుమ్మకొండ రమేష్‌లు తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.50వేలు, రెండవ బహుమతి రూ.30వేలు, మూడవ బహుమతి రూ.20వేలు, నాలుగో బహుమతి అదేవిధంగా ఆటల పోటీల్లో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు రూ.10వేలతో పాటు షీల్డ్‌లను అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఉత్సాహం ఉన్న యువకులు ఆర్డర్ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



అడవిలో అదృశ్యం అయితే అంతేనా..!

- నా భర్త బతికినట్టా..! చచ్చినట్టా
- అటవీ ఉత్పత్తుల సేకరణకు వెళ్లి అదృశ్యమైన శంకర్, హుస్సేన్
- భర్త ఆచూకీ కోసం 5 నెలలుగా భార్య ఎదురుచూపులు
- ఐదుగురు పిల్లల పోషణ భారంగా మారింది బాధిత మహిళా ఆవేదన





నవతెలంగాణ- అచ్చంపేట

అటవీ ఉత్పత్తుల సేకరణకు అడవిలోకి వెళ్లిన నిమ్మల శంకర్ అదృశ్యమయ్యాడు. అటవీ శాఖ అధికారులు, పోలీసులు, గ్రామస్తులు రెండు నెలలపాటు అడవిలో గాలించారు. కానీ ఆచూకీ లభించలేదు. భర్త ఆచూకీ కోసం భార్య ఎదురుచూస్తుంది. వివరాల ప్రకారం లింగాల మండలం శ్రీరంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్ర పెంట చెంచు గ్రామానికి చెందిన శంకర్, లక్ష్మమ్మ దంపతులు కూలి పని చేస్తూ అట ఉత్పత్తుల సేకరిస్తూ జీవనం గడుపుతున్నారు. వీరికి ఐదు మంది పిల్లలు సంతానం జయ శ్రీదేవి, శ్రీదేవి కవలలుగా జన్మించారు.9ఏళ్లు, అనురాధ 6, ఆకాష్ 2, మళ్లీ ప్రస్తుతం 6 నెలల బాబు ఉన్నాడు. 5 నెలల క్రితం అటవీ ఉత్పత్తుల సేకరణకు అడవిలోకి వెళ్ళాడు. నేటికీ ఆచూకీ లభించలేదు. దీంతో శంకర్ తల్లి ఈదమ్మ బెంగతో మంచం పట్టింది. 15 రోజుల క్రితం చనిపోయింది. ఆసరాగా ఉంటుందనుకున్న అత్త కూడ చనిపోవడంతో ఐదు మంది పిల్లల పోషణ ఆలనా, పోషణ లక్ష్మమ్మకు భారంగా మారింది. పట్టించుకోవలసిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. తన భర్త ఉన్నట్టా.. చచ్చినట్టా.. నేను తాళిబొట్టు ఉంచాలా తీసేయాలనా.. ఏమి చేయాలో అంత చిక్కడం లేదని లక్ష్మమ్మ కన్నీరు పెట్టుకుంది. అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని పిల్లలకు ఆధార్ కార్డు లేదు, రేషన్ కార్డు లేదని లక్ష్మమ్మ ఆవేదన వ్యక్తం చేస్తుంది. ప్రస్తుతం ఇద్దరు పిల్లలు నార్లాపూర్ గిరిజన హాస్టల్లో చేర్చింది. మిగిలిన ముగ్గురు పిల్లలతో ఇంటి వద్ద ఉంటుంది. తన పిల్లలు ఎదిగే వరకు ప్రభుత్వం, అధికారులు నన్ను ఆదుకోవాలని వేడుకుంటుంది.

- మళ్లీ మరో సంఘటన వెలుగులోకి..

అమ్రాబాద్ మండలం వట్టువర్లపల్లి గ్రామానికి చెందిన హుస్సేన్ జనవరి 15న సమీపంలోని అడవిలోకి బహిర్భూమికి వెళ్లి అదృశ్యమయ్యాడు. అటవీశాఖ అధికారులు పోలీసులు గ్రామస్తులు పది రోజులపాటు అడవిలో వెతికారు. కానీ ఆచూకీ లభించలేదు.భార్య శివలీలకు విజ్ఞానం 7ఏళ్లు, నేహ 4ఏళ్లు, కృప ఒక సంవత్సరం ముగ్గురు పిల్లలు ఉన్నారు. భర్త హుస్సేన్ వేరుశనగ పల్లీలు విక్రయిస్తూ జీవనం సాగించారు. బహిర్భూమికి వెళ్లిన భర్త ఆచూకీ లభించకపోవడంతో ఆమెకు భారంగా మారింది. అర్ధాలతో పిల్లలు అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. రేషన్ కార్డు లేదు సెంటు భూమి లేదు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని దాతలను వేడుకుంటుంది. అధికారులు స్పందించి తన పిల్లలు ఎదిగే వరకు ఆర్థిక వనరు కల్పించాలని దాతలను ప్రభుత్వాన్ని కోరుకుంటుంది. నల్లమల్ల అడవిలో అవుతున్న వారి సంఖ్య పెరుగుతుంది. భర్త ఉన్నాడో లేడు తెలియకుండా దిన వ్యవస్థలో జీవనం గడుపుతున్న బాధిత మహిళలకు అధికారులు దాతలు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతలకు భూ సేకరణ చట్టబద్ధంగా జరగాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామరెడ్డి



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ చట్టబద్ధంగా జరగాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ . వెంకట్రామరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్ని విధాలుగా వెనక బాటుకు గురైన నారాయణపేట ప్రాంతానికి సాగునీరు చాలా ముఖ్యమని, ఈ ప్రాజెక్టు కోసం సేకరిస్తున్న భూసేకరణ చట్టబద్ధంగా జరగాలని, గ్రామ సభలను నిర్వహించి రైతులను ఒప్పించాలని అధికారులను కోరారు. రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అకస్మాత్తుగా రైతుల పొలాల్లోకి వెళ్లి అధికారులు సర్వేలు నిర్వహిస్తుంటే రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. అధికారుల హడావుడి వ్యవహారం వల్ల నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు సర్వేకు ఆటకం కలిగే అవకాశం ఏర్పడ కూడదని హితవు పలికారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం నారాయణపేట - కోడంగల్ ఎత్తిపోతల పథకానికి రైతులు తప్పకుండా సహకరిస్తారని తెలిపారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బీ.బాల్ రామ్, జోషి తదితరులు పాల్గొన్నారు.

లోకపల్లి తిమ్మప్ప దేవాలయ అభివృద్ధికి కృషి

- భీష్మరాజ్ ఫౌండేషన్ అధ్యక్షులు కే.రాజ్ కుమార్ రెడ్డి



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలం ఎక్లాస్ పూర్ (లోకపల్లి) లోని తిమ్మప్ప (బాలాజీ) దేవాలయ ఆవరణలో భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటి బోర్‌ను వేయించారు. రూ.31వేల వ్యయంతో తయారు చేయించిన హుండీని దేవాలయానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సమర్పించారు. దేవాలయంలో నీటి బోరు లేని కారణంగా భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారని దేవాలయ నిర్వాహకులు భీష్మ రాజ్ ఫౌండేషన్ అధ్యక్షుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో భక్తులు, సిబ్బంది అవసరాల దృష్ట్యా దేవాలయ ఆవరణలో నీటి బోరును ఏర్పాటు వేయించడం జరిగిందని తెలిపారు. ఎల్లవేళలా దేవాలయాల అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తానని భీష్మ రాజ ఫౌండేషన్ అధ్యక్షులు కే.రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మన్నె గోపాల్, సుదర్శన్ రెడ్డి, హనుమంతు, శ్రీనివాస్, నర్సింహులు, శివరాజ్, చామకూర నగేష్, ఎం.సంతోష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీసను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - క్రిష్ణా

తంగడిగి గ్రామానికి బస్సు సర్వీసును మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మక్తల్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తంగిడి నాగరాజు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల నుంచి బస్సు సౌకర్యం నోచుకొని గ్రామాలకు బస్సు సర్వీసు మొదలు కావడంతో గ్రామస్తులలో సంబరంగా ఉందని అన్నారు. పాఠశాల, కళాశాలలకు వెళ్లే తమ పిల్లలకు ఈ బస్సు సౌకర్యం వల్ల చాలా మేలు జరుగుతుందని సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తంగడిగి, కుసుమూర్తి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాలతో మానసికోల్లాసం

- ఆర్ నరసింహ



నవ తెలంగాణ - ఊట్కూర్

క్రీడాలతో మానసికోల్లాసం అని కొత్తపల్లి గ్రామ యువకులు ఆర్ నరసింహ, వై. బాల్‌రాం అన్నారు ఆదివారం మండలం కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన కొత్తపల్లి ప్రీమియర్ (కేపీఎల్) సీజన్ -2 మ్యాచ్‌ను గ్రామ యువ నాయకులు, ఆర్.నరసింహ , వై.బాల్‌రాం హాజరై కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శరీర ధృఢత్వంతో పాటు మానసికోల్లాసాన్ని ఇస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడటం అలవాటు చేసుకోవాలన్నారు యువకులు క్రీడారంగంలో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన క్రీడాభిమానులను టోర్నమెంట్ నిర్వాహకులు కె.శ్రీకాంత్,వి.నరసింహ ఆర్.వెంకటేష్ , వీ. రవికుమార్ ఆర్.రామాంజ, ముష్టి పెద్దరాజు , వై.ప్రదీప్ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠాపన



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని కందేన్ పల్లి గ్రామంలో ఆదివారం రెండవ రోజు మల్లన్న కేతమ్మ, మేడలమ్మ, శివలింగము, గణపతి నంది నాగులు నవగ్రహాలు కూర్మము విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవము సందర్భంగా వాస్తు హోమము, రుద్రహోమము ముఖ్యదేవతల హోమము, దాన్య ఆది వాసము శయ్య దివాసము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బాలప్ప యాదవ్ మాజీ ఉపసర్పంచ్ రాములు యాదవ్ ను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్ యాదవ్, ఉపాధ్యక్షులు శశికాంత్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చెన్నప్ప యాదవ్, చెన్న కేశవులు, ఊశప్ప, మరియు కందేన్ పల్లి యాదవ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతి



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని పెద్ద పొర్ల గ్రామం నుంచి గాడిద ల వాగు నుంచి ఉట్కూ ర్‌కు వెళ్లే రోడ్డుకు మరుమతులు చేయించాలని పెద్దపొర్ల గ్రామస్తులు ఆదివారం మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాటి శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గాడిదల వాగు రహదారి వైపు నిత్యం వ్యవసాయ పనుల నిమిత్తం వందలాదిమంది ఎద్దుల బండ్లు కాలినడక ద్వారా రాకపోకలు సాగిస్తారన్నాని పేర్కొన్నారు. రోడ్డు గుంతలమాయంగా మారిన కారణంగా ఇబ్బందికరంగా మారిందన్నారు . వర్షాకాలంలో అయితే కాలినడకని కాలు పెట్టి కాలు తీయలేని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. గాడిదల వాగు వైపు గ్రామానికి చెందిన 40 వ్యవసాయ కుటుంబాలు ఉన్నాయని, దాదాపు 200 ఎకరాలు సాగవుతుందని ,ఊట్కూర్ గ్రామం నుంచి కూడా నిత్యం రైతులు రాకపోకలు సాగిస్తారని తెలిపారు. వీటిని దృష్టి ఉంచుకొని రోడ్డుకు మరమ్మతులు చేయించాలని ఎమ్మెల్యేకు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు యగ్నేశ్వర్ రెడ్డి , స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు , ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

చెట్లకిందే చదువులు..!

- పాఠశాలకు గదుల కొరత
- ఏళ్ల తరబడి వరండాలోని తరగతులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- ఇబ్బందులలో విద్యార్థులు
- సమస్యలు పరిష్కరించాలనిస్థానికుల వేడుకోలు



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రభుత్వం ఒకపక్క విద్యాశాఖ కోసం కోట్లాది రూపాయలు మంజూరు చేసి విద్యతో పాటు పాఠశాలలకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని చెప్తున్నా ఆచరణ అమలుకు నోచుకోని పరిస్థితి నెలకొంది. ఊట్కూర్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల ఒకే ఆవరణలో ఆరు నుంచి పదవ తరగతి వరకు కొనసాగుతున్నాయి. పాఠశాలలో తెలుగు మీడీయం విద్యార్థులు 256 ఉండగా ఉర్దూ మీడియం విద్యార్థులు 112 మంది ఉన్నారు. మొత్తం 338 విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. తరగతి గదులు మాత్రం 6మాత్రమే ఉండడంతో విద్యార్థులకు కూర్చుని విద్య బోధనలు చేయడానికి ఇబ్బందికరంగా మారింది. దీంతో చేసేదేమీ లేక ఉపాధ్యాయులు చెట్ల కింద పాఠశాల, తరగతిగది ఆవరణలో విద్య బోధన చేసే పరిస్థితి నెల కొంది. సంవత్సరాల తరబడి ఇదే పరిస్థితి ఏర్పడడంతో పాఠశాలలకు పాలకులు సంబంధిత అధికారులు పరిశీల నకు వచ్చినప్పుడు గదుల కొరత విషయం వారి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని ఆయా పాఠశాల ఉపాధ్యాయ బృందం పేర్కొంటున్నా సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే మాదిరిగా ఏర్పడిందని విద్యార్థుల తల్లిదండ్రులు స్థానికులు వాపొతున్నారు.

వరండాలోనే చదువులు..

పాఠశాలకు సరిపోయే గదులు లేకపోవడంతో వరండాలో చెట్ల కింద కూర్చొని విద్య బోధనలు చేసే పరిస్థితి మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల పరిస్థితి ఈ విధంగా ఉన్నదని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఉర్దూ మీడియం తెలుగు మీడియం పాఠశాలలకు పది తరగతి గదులు అవసరం ఉండగా కేవలం 6 తరగతి గదులు ఉన్నాయి. దీంతో విద్యార్థులకు సరిపోయినంత తరగతి గదులు లేకపోవడంతో ఇబ్బందికరంగా మారింది మరోపక్క పాఠశాలలోని ల్యాబ్ గదిలో విద్యార్థులకు కూర్చోబెట్టి విద్యాబోధనలు చేసే పరిస్థితి ఏర్పడింది.

కంప్యూటర్ విద్యకు దూరం..

చదువుతో పాటు కంప్యూటర్ విద్య(అవగాహన) ఉండాలని ఉద్దేశంతో పాఠశాలకు దాదాపు పది కంప్యూటర్లు గతంలో పంపిణీ చేశారు. గతంలో కొంతవరకు కంప్యూటర్ క్లాస్ జరిగిన ప్రస్తుతం విద్యార్థులకు కంప్యూటర్ క్లాసు చెప్పే ప్రత్యేక టీచర్లు లేకపోవడంతో విద్యార్థులకు అనుకున్న స్థాయిలో కంప్యూటర్ విద్య అందటం లేదని విమర్శలు లేకపోలేదు. విద్యార్థులకు కంప్యూటర్ విద్య బోధనలు చేసే కంప్యూటర్ ఉపాధ్యాయుడు లేకపోవడంతో పాఠశాలలో ఓ టీచర్ ద్వారానే కంప్యూటర్ క్లాస్ కొనసాగుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రత్యేకంగా కంప్యూటర్ ఉపాధ్యాయుని నియ మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

వంటగది కరువు..

వంట నిర్వాహకులకు ఇబ్బందులు లేకుండా పాఠశాల ఆవరణలో వంటగదిలో నిర్వహించడం జరిగిందని ఇటు పాలకులు అటు అధికారులు పేర్కొంటున్నారు కానీ ఊట్కూర్ లోని ప్రభుత్వ బాలుర తెలుగు ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల ఇప్పటివరకు వంట గదులు లేకపోవడంతో వంట నిర్వాహకులు పాఠశాల ఆవరణంలో వంటలు చేసే పరిస్థితి ఏర్పడింది. వర్షాకాలంలో తడుస్తూ ఎండా కాలంలో ఎండకు ఇబ్బందులు పడుతూ పిల్లలకు మధ్యాహ్న భోజనం వండే పరిస్థితి దాపురించింది. పాఠశాలకు తనిఖీల నిమిత్తం అధికారులు వచ్చినప్పుడు వారి దృష్టికి తీసుకు వెళ్లిన ఫలితం లేకుండా పోయిందని వంట నిర్వాహకులు పేర్కొంటున్నారు.

సమస్యలను పరిష్కరించాలి..

పాఠశాలలో నెలకొన్న గదుల కొరత, వంట గది తదితర సమస్యలు ఏళ్ల తరబడి సమస్యలుగానే మిగిలిపోయాయని. ఇప్పటికైనా పాలకులు, అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం..

అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళటం జరిగింది. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది. అయినప్పటికీ సమస్యలు పరిష్కారానికి నోచుకోవలేదు. పాఠ శాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- కుసుమ, ప్రధానోపాధ్యాయురాలు.బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల.





ఓటీఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నవతెలంగాణ - మక్తల్

రైతులు వన్ టైం సెటిల్మెంట్ (ఓటీఎస్) ను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి పాలమూరు జిల్లా డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. ఫిబ్రవరి 15వ తేదీ శనివారం వరకు రైతులకు వన్ టైం సెటిల్మెంట్ సదుపాయం అందుబాటులో ఉందని, పెరిగిపోయిన బకాయిల క్లియరెన్స్ కోసం రైతులు ఓ టి ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటీఎస్‌తో అపరాధ రుసుం లేకుండా సెటిల్మెంట్ చేసుకోవాలని, వన్ టైం సెటిల్మెంట్ తర్వాత కొత్త రుణాలు మంజూరు చేయరనే భయం వద్దని, రైతులకు కొత్త రుణాలు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. దీంతోపాటు రైతులకు పొలముంటే ఇల్లు కట్టుకోవడానికి 15 లక్షల వరకు రుణం ఇస్తున్నామని,

వ్యవసాయ పనులకు సంబంధించి అభివృద్ధి పనుల కోసం పది లక్షల వరకు రుణాన్ని మంజూరు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు విదేశీ విద్య చదవాలి అనుకుంటే వారికి 35 లక్షల వరకు రుణాన్ని ఇస్తున్నామని తెలిపారు. కేవలం ఆరు నెలల కాలంలో దాదాపు 360 కోట్ల రూపాయలు రైతులకు రుణాలు ఇచ్చామని, రాబోయే రెండు నెలల్లో మరో రూ.200 కోట్ల వరకు రైతులకు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

వ్యవసాయ భూమిని తాకట్టు పెట్టుకుని ఏ కార్పొరేట్ బ్యాంకులు సైతం ఇళ్ల నిర్మాణానికి , ఇతరత్ర వాటికి రుణాలు ఇవ్వవని తెలిపారు. కేవలం డీసీసీబీ బ్యాంకు లు మాత్రమే ఈ సదుపాయం ఉందని రైతుల సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి ,ఏ రవికుమార్, చంద్రకాంత్ గౌడ్, వేణు గౌడ్, చెన్నయ్య గౌడ్, గడ్డం రమేష్ పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు అండగా పీఆర్టియూ

- పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు వై.జనార్ధన్ రెడ్డి



నవతెలంగాణ - నారాయణపేట

పీఆర్టియూ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఆదర్శ బీ ఈడీ కళాశాల ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వై.జనార్ధన్ రెడ్డి కీశే సామల యాదగిరి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగానివాళులర్పించారు. అనంతరం పీఆర్టీయూ జెండావిష్కరణ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ1971వ సంవత్సరం నుంచి 54 సంవత్సరాలలో పీఆర్టీయూ టీఎస్ పరంగా ఉపాధ్యాయులకు ప్రభుత్వాలో జతకట్టి అనేక సౌకర్యాలు, నేషనల్ ఇంక్రిమెంట్లు, అప్రెంటిస్ విధానం రద్దు, ఫ్యామిలీ పెన్షన్, చైల్డ్ కేర్ లీవ్స్, మెటర్నిటీ లీవ్స్, అదనపు సీ యల్స్, 43 శాతం పీఆర్సీ, 30 శాతం పీఆర్సీ ఫిట్మెంట్, పదోన్నతులు, బదిలీలు, నియామకాలు సాధించి పెట్టిన సంఘం ఒక్క పీఆర్టియూ మాత్రమే అని అన్నారు. ప్రభు త్వాలు ఏవి ఉన్న సవాల్ చేసి సమస్యలు పరిష్కారించుకునే సత్తా ఉన్న ఏకైక సంఘం పీఆర్టియూ అని తెలిపారు. నారాయణపేట జిల్లాలోని ప్రతి మండలంలో పటిష్ట సంఘ నిర్మాణం, ఉపాధ్యాయుల సమస్యలు వేగంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. నూతన ఉపాధ్యాయుల సర్వీస్ కు సంబంధించిన వర్క్ అంతయూ సంఘమే చేసిందని వివరించారు. ఉపాధ్యా యులంతా రాష్ట్ర శాఖకు అండగా ఉంటూ, రాబోయే ఏమ్మెల్సీ ఎన్నికల్లో మన సంఘం అధికారికంగా బలపరిచిన పింగిళి పాల్ రెడ్డిని, వంగ మహేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన భాధ్యత మన పైన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సంఘం కోసం పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన వారికి, సంఘం కృషి చేస్తున్న సీనియర్ కార్యకర్తలు అయినా శ్రీనివాస్ రెడ్డి, బాల వీర్, సాబెరా బేగం, నర్సింహా రెడ్డి, శంభు లింగం, బాలరాజు, గఫర్, నూతన ఉపాధ్యా యులు ప్రతాప్, భరత్ తదితరులను సన్మానం చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పీ.వెంకట్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు తిరుపతి, మాజీ అధ్యక్షులు పీ.నరసింహ రెడ్డి, నారాయణ పేట, దామర గిద్ద, ఉట్కూర్, ధన్వాడ, మద్దూర్, కోస్గి, కృష్ణ, మరికల్ మండలాల బాధ్యులు తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లొద్దు

- ఎస్పీ యోగేష్ గౌతమ్

నవతెలంగాణ - నారాయణపేట

ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్లు రోజురోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారని, మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదివారం ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టి లెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయని నిత్యావసర సరుకులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాల ంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దని తెలిపారు. ఇలాంటి మల్టీ లెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుంచి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది పేర్కొన్నారు. సైబర్ మోసగాళ్లు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని, సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారని, మల్టీ లెవెల్ మార్కెటింగ్‌ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎలాంటి మాయ మాటలు నమ్మరాదని ఎస్పీ సూచించారు.

ఘనంగా బీరప్ప పల్లకీసేవ



నవ తెలంగాణ - మరికల్

మండల కేంద్రంలో వైభవంగా బీరప్ప పల్లకీసేవ నిర్వహించారు. 5 సంవత్సరాలకు ఒకసారి జరిగే కష్పే బీరప్ప విగ్రహాలను గంగ స్థానానికి తీసుకెళ్లి విగ్రహాలను గంగస్నానం చేయించి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి, మహిళలు మంగళారతితో, జల్టి బిందెలతో, ఊరేగింపుగా పల్లకీ సేవ కార్యక్రమం నిర్వహించి, మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు బీరప్ప గుడి దగ్గరికి చేరారు. కురువ డోలు తో శివా ఏళ్ల కోటియే, బీరప్ప కోటిఏ, నినా దాలతో, బీరప్ప పాటలతో పల్లకీ సేవ నిర్వహించారు. పూజారి కష్పే పెంటప్ప, పెద్ద మల్లప్ప, చిన్న మల్లప్పలు మాట్లాడుతూ సోమవారం ఉదయం 10:00 గంటలకు నారాయణపేట రోడ్డు బీరప్ప గుడి దగ్గర బీరప్ప పసుపు బండారు కార్యక్రమానికి కుల పెద్దలు, వివిధ సంఘం నాయకులు, కుల సభ్యులు, మహిళలు ,యువకులు ,వివిధ మండలాల కురువ కులస్తులు , అఖిలపక్ష నాయకులు, యువకులు,అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమానికి గౌడ్ పెద్ద లక్ష్మయ్య, బొంబాయి అనుమంతు, జె మల్లయ్య, లంబడి రాములు, దండు సాయప్ప, దండు పెద్ద నర్సప్ప, మల్లాపురం రాములు, ఉచ్చల శరణప్ప, మల్లికార్జున కురవ సంఘం కార్యవర్గ సభ్యులు, కుసూరు రవికుమార్, యువకులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవతెలంగాణ - మల్దకల్

ఈ నెల 12, 13, 14 వ తేదీలలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఆది వాసీ గిరిజన శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ మండలంలోని మద్దల బండ తండా గ్రామానికి చెందిన శివనాయక్ ఆదివారం గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఎస్టీ సెల్ చైర్మన్ ముడావత్ శివ నాయక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 25 వేల మంది గిరిజనులను నాయకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఏర్పాటు చేస్తున్న శిక్షణ కార్యక్రమానికి రావాలని కోరారు. అట్టి కార్యక్రమానికి తను ఖచ్చితంగా రాను న్నట్లు ఎమ్మెల్యే తెలిపారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు.. ఆదివాసీ గిరిజనులకు ఫిబ్రవరి 12, 13, 14 వ తేదీలలో సోమశిల పర్యాటక ప్రాంతం, కొల్లాపూర్ నియోజకవర్గం, నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల జిల్లా ఆదివాసీ గిరిజన సోదర, సోదరీమణులు మండలానికి ఐదుగురు చొప్పున మండలాల వారీగా తమ, తమ పేర్లను నమోదు చేసుకొని పాల్గొనాలని పిలుపునిచ్చారు. గిరిజనుల రాజ్యాంగ హక్కులు, ప్రస్తుతం అవి అమలవుతున్న తీరు, లోపాలు, గిరిజన సంస్కృతిపై జరుగుతున్న దాడి తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించనున్నట్లు తెలిపారు. ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ పరంగా ఒక యంత్రాంగం ఉండాలని, ఇలాంటి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి మంత్రులు దామోదర రాజనర్సింహ్మా , జూపల్లి కృష్ణారావు, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ , ఏఐసీసీ నాయకులు కొప్పులరాజు, ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ శివాజీ రావు మోగే, ట్రైకార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్యా నాయక్ ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

ఇందిరమ్మ ఇంటి నమూన



నవతెలంగాణ - మక్తల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి నమూనా మక్తల్ ఎమ్మెల్యే ఆదేశంతో హౌసింగ్ అధికారులు స్థలానికి మార్కింగ్ వేశారు. మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ప్రాంగణంలో నమూనా ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. దాదాపు 45 గజాల్లో ఒక బెడ్ రూమ్, హాల్, కిచెన్, బాత్ రూమ్, టాయిలెట్ ఉంటాయని చెప్పారు. ఈ నమూనాయింటి తక్కువ ఖర్చుతో నిర్మాణాన్ని చేపడతామని, ఎక్కువ ఉండవచ్చని అన్నారు. నిర్మాణం పూర్తయిన తర్వాత లబ్ధిదారులకు ఇంటిని చూపించి, ఇదే తరహాలో కట్టుకునేలా ఎమ్మెల్యే సూచన మేరకు.. మండల కేంద్రంలో ఇలాంటి నమూనా ఇంటిని నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు శంకర్ , పీడీ హరిశ్చంద్ర , డీఈ, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఎ.రవికుమార్, గడ్డం రమేష్ పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానించిన ..

ఎమ్మార్పీఎస్ నాయకులు



నవతెలంగాణ - ధరూర్

ధరూరు మండలం నూతన ఎస్ఐగా వచ్చిన టంగుటూరి శ్రీనుని ఆదివారం ఎమ్మార్పీఎస్ నీలహళ్లి గ్రామ నాయకులు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మన్యం మాదిగ , బజారప్ప మాదిగ , హనుమంతు మాదిగ , ఆంజనేయులు మాదిగ , భీమయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

రిసెప్షన్ వేడుకల్లో ..

మాజీ జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర రెడ్డి



నవతెలంగాణ - ధరూర్

మండలంలోని ఉప్పేర్ గ్రామంలో భగవంతు కూతురు శిల్ప రిసెప్షన్ వేడుకల సందర్భంగా ధరూర్ మాజీ జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర రెడ్డి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు.

వధూవరులను ఆశీర్వదించిన

మాజీ జెడ్పీటీసీ



నవతెలంగాణ - గట్టు

మండలంలోని చాగదోన గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ జగదీష్ అన్న నరసింహులు కుమార్తె రిసెప్షన్ వేడుకల్లో మాజీ జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంతు నాయుడు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్,పొగాకు ఈరన్న బాబు, వీరేష్,రాజు, తిమ్మారెడ్డి,నరసింహులు,నల్లగటరాముడు పాల్గొన్నారు.

కరపత్రాల విడుదల



నవతెలంగాణ - గట్టు/మల్దకల్

గద్వాల జిల్లాలో నూతన మండలాలు ఏర్పాటు చేయాలని సోమవారం గద్వాలలోని వాల్మీకి భవనంలో నిర్వహించనున్న సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయమని కోరుతూగట్టు మండలం బలిగేరా , మాచర్ల గ్రామాలలో అఖిలపక్ష, ప్రజా సంఘాల నాయకులు ఆదివారం కరపత్రాలను విడుదల చేశారు. అలాగే మల్దకల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సన్నాహక సమావేశం సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష కమిటీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, పార్టీ ల నాయకులు బలిగేరా, మా చర్ల గ్రామ ప్రజలు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నగర్ దొడ్డి వెంకట రాములు, సీపీఐ(ఎం) జిల్లా నాయకుడు గట్టు నరసింహ, ప్రజాసంఘాల జిల్లా నాయకుడు ఎస్పీ హనుమంతు, ప్రజాసంఘాల జిల్లా నాయకుడు ఎల్కూరు రంగన్న, మల్దకల్ మండల కేంద్రంలోని కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలి

- బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామం వద్ద ఇథనాల్ కంపెనీ ఏర్పాటును ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని బీ ఆర్ ఎస్ వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. గత 18 రోజులుగా ఆయా గ్రామాల ప్రజలు ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని కోరుతూ చేస్తున్న నిరాహార దీక్షలను పల్లయ్య ఆదివారం సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ చల్ల వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు కంపెనీ రద్దు కోసం సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారన్నారు. అదేవిధంగా ప్రభుత్వంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఈ కంపెనీపై ఇంతవరకు మౌనం వహించడం దేనికి సంకేతం..? ప్రజల పక్షాననా కార్పొరేట్ శక్తుల పక్షాన..? స్పష్టంగా తెలపాలని డిమాండ్ చేశారు. తుంగభద్ర నది తీరంలో సారవంతమైన భూములను విషతుల్యం చేసే ఇథనల్ కంపెనీ ఏర్పాటు పై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో తెలపాలని,గ్రామ రైతులు, పరిసర గ్రామాల ప్రజలు గత 18 రోజులుగా దీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమనీ అన్నారు.దేశానికి అన్నం పెట్టె రైతుల భూముల్లో ఇథనాల్ విషాన్ని నింపి భవిష్యత్ తరాలు అనారోగ్యాల బారిన పడేటట్టు చేయడం బాధాకరమనీ, ఇందుకు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న గ్రామస్తుల పట్టుదల గొప్పదని అన్నారు. ఇథనాల్ కంపెనీ రద్దు కోసం ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి, ఎమ్మెల్యే విజేయుడు సీఎం రేవంత్ రెడ్డి కీ ఇప్పటికే వినతి ని అందించారు. వారి మద్దతు పెద్దధన్వాడ గ్రామస్తులకు ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఇథనాల్ కంపెనీ రద్దుపై ఏ మాత్రం మాట్లాడకపోవడం దుర్మార్గమని, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాయడమే కాంగ్రెస్ పార్టీ పని అని అన్నారు. ఇథనాల్ కంపెనీ రద్దు ఉద్యమం కోసం బీఆర్ఎస్ మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షులు మత్తాలి, కొమ్ము రంగస్వామి, మాధవ్, నరసింహ, రాజు మరియు ఇథనల్ కంపెనీ రద్దు వ్యతిరేక పోరాట సమితి సభ్యులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

నవతెలంగాణ -అలంపూర్

అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో ఆదివారం సైన్స్ ఎక్స్పో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. నాగలక్ష్మి డైరెక్టర్ కె. ఎస్. వి. రవి ప్రకాశ్, శ్రీ సిద్ధార్థ్ సంజయ్, జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. వేలాది మంది తల్లిదండ్రులు, అతిథులు ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థుల ప్రతిభను తిలకించి అభినందించారు. ప్రైమరీ విభాగం నుంచి 168 స్టాల్స్, హై స్కూల్ విభాగం నుంచి 180 స్టాల్స్ ను ప్రదర్శించారు.



ఫిజికల్ సైన్స్ విభాగం..
రాకెట్ లాంచింగ్ సిస్టమ్, రెన్ ఫీల్డ్, ఆటోమేటిక్ వాటర్ డిస్పెన్సర్, హైడ్రాలిక్ లిఫ్ట్, స్పేస్ జోన్, విండ్ మిల్, పెరిస్కోప్, మాగ్నెటిక్ ఎఫెక్ట్, హైడ్రాలిక్ రాకెట్, టచ్ లెస్ ఎలక్ట్రిక్ బెల్ వంటి ప్రదర్శనలను ప్రదర్శించారు.

కెమిస్ట్రీ విభాగం..
వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, హోమ్ మేడ్ అలోవెరా సోప్, %ఇది2% ట్రీట్మెంట్ ప్లాంట్, జంక్ ఫుడ్ ప్రభావం, మన శరీరంలో మూలధాతువుల ప్రాముఖ్యత వంటి అంశాలను వివరించారు.

మ్యాథమేటిక్స్ విభాగం..
డివిజన్ మిషన్, ట్రిక్కీ మ్యాథ్ పజిల్స్, చదరంగం, టూడీ షేప్ ఇన్ ఆర్కిటెక్చర్ ప్రదర్శనలు

బయో సైన్స్ విభాగం..
న్యూరో ట్రాన్స్మిటర్స్, గ్రీన్ హైడ్రోజన్, డ్రిప్ ఇరిగేషన్, బ్లడ్ టెస్టింగ్, అంతర్గత అవయవాలు, పక్షుల జీవన విధానం, ఆధునిక నగర నిర్మాణం, మాంటిస్సోరి హెల్త్ కార్డ్ వంటి ప్రదర్శనలు నిర్వహించారు.

తెలుగు,ఆంగ్ల విభాగాల్లో..
తెలుగు విభాగంలో భువన విజయం కార్యక్రమాన్ని ప్రదర్శించారు. ఆంగ్ల విభాగంలో పపెట్ షో, వర్డ్ బిల్డింగ్ గేమ్, స్క్రాబుల్, స్టోరీ ల్యాండ్, ఫెయిరీ వరల్డ్ విద్యార్థుల భాషా నైపుణ్యాన్ని ప్రతిబింబించాయి.

సోషల్ విభాగంలో..
భారత రాజ్యాంగం, తీర్పు వ్యవస్థ, కొత్త పార్లమెంట్ భవనం, సుప్రీంకోర్టు విధానం, శాశ్వత అభివృద్ధి ప్రదర్శనలు సమాజంపై విద్యార్థుల అవగాహనను ప్రతిబింబించాయి.

ఏఐ విభాగం..
చాట్‌జీపీటీ ద్వారా అనేక వినూత్న పరిజ్ఞాన అంశాలను విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి, డైరెక్టర్ కె. ఎస్. వి. రవి ప్రకాశ్ మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించి, పరిశోధనా దృక్పథాన్ని పెంచుతాయన్నారు. విద్యార్థులు స్వయం గా వివరించి చెప్పడం వల్ల జ్ఞానశక్తి పెరుగు తుందని, భవిష్యత్తులో వారు ఎన్నో సృష్టంగా వివరి ంచే సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ప్రదర్శనలను తిలకించి మాంటిస్సోరి పాఠశాల విద్యా విధానాన్ని, ఉపాధ్యాయులను అభినందించారు.





ఆస్పత్రిలో అన్నదానం



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రానికి చెందిన తిరుమల్ రెడ్డి స్వాతి దంపతుల ప్రథమ కుమారుడైన మారుతి ప్రసాద్ రెడ్డి జన్మదినం సందర్భంగా గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గద్వాల తిరుపతి కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి ఆస్పత్రిలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, ట్రస్ట్ సభ్యులు మరెడ్డి శ్రీకాంత్, బాణాల విజయసారధి, మోరి వెంకటరమణ, బాలాజీ, మధు కుమార్ ,కొత్త అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మాజీ ఎంపీపీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మరికల్ గ్రామ ఎంపీటీసీ, మండల మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్ జన్మదిన వేడుకలను సోమవారం మరికల్ గ్రామంలోని బొడ్రాయి చౌరస్తాలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు మరికల్ మాజీ గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ కొల్లె ఈశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం బొడ్రాయి చౌరస్తాలో మాజీ ఎంపీపీ, మరికల్ ఎంపీటీసీ సూర్య ప్రతాప్ గౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మైసమ్మ దేవత దర్శించుకున్న భక్తులు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయ నోనిపల్లి గ్రామ శివారులో వెలిసిన నాయన పల్లి మైసమ్మ దేవత జాతరకు మండలంలోని ప్రజలే కాక, హైదరాబాద్ కల్వకుర్తి అచ్చంపేట వనపర్తి జోగులాంబ గద్వాల మహబూబ్ నగర్ హైదరాబాద్ జిల్లాల నుంచే కాక ఆంధ్ర ప్రదేశ్ లోని ఆత్మకూర్ కర్నూల్ జిల్లాలనుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చి మైసమ్మ దేవతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మైసమ్మ దేవత హుండీ ఆదాయం రూ. లక్ష 85 వేల 556 రూపాయలు, టికెట్ల ఆదాయం రూ. 45,320లు వచ్చినట్లు ట్రస్ట్ చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, ఆలయ ఈవో రామేశ్వర శర్మలు తెలిపారు.

'నిరుపేదలకు అండగా.. తలసాని అనిల్ రెడ్డి'



నవతెలంగాణ - ఊరుకొండ

వెనకబడిన బడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి నిరుపేదలకు అండగా నిలబడుతున్నారని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి గోవింద్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం ఊర్కొండ మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గువ్వ ఆంజనేయులు(35) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు శ్రీనివాస్ యాదవ్ ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జనరల్ జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి.. తక్షణ సహాయం కింద 5వేలు వారి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శివనంద్ యాదవ్, జనరల్ సెక్రటరీ వొర్ర ఆంజనేయులు, శేఖర్ రెడ్డి, జగన్, పవన్, పాత్లావత్ రవి నాయక్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని మృతిపై ప్రభుత్వం బాధ్యత వహించాలి

- మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి..

నవతెలంగాణ - వెల్దండ

బాలానగర్ గురుకుల పాఠశాలలో మృతి చెందిన ఆరాధ్య మృతి పై ప్రభుత్వం బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. ఆదివారం వెల్దండ మండల కేంద్రం పరిధిలోని చొక్కనపల్లి గ్రామానికి చెందిన గురుకుల విద్యార్థి ఆరాధ్య తల్లిదండ్రులైన రమేష్- రజిత లను ఆచారి మండల నాయ కులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరాధ్య మృతి సమ సమాజాన్ని కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరాధ్య మృతిపై నిజ నిర్ధారణ కమిటీ వేసి విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై నమ్మకం తో విద్యార్థుల తల్లిదండ్రులు గురుకుల పాఠశాలలో తమ పిల్లలను చదివి చదువులు చెప్పిస్తున్నారని, ఇలాంటి సంఘటనలు జరిగితే తల్లిదండ్రులలో గురుకులాలపై నమ్మకం పోతుందన్నారు. ఆరాధ్య మృతిపై ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తూ అందుకు కారణమైన కారణమైన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆరాధ్య కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల అధ్యక్షులు కురుమిద్ది యాదగిరి , నాయకులు యాంసాని శేఖర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, కొండల్, విష్ణు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, పెద్దయ్య, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



భక్తిశ్రద్ధలతో ఆవాహిత దేవతా హోమం

కోడేరు : మండలంలోని రాజాపురం గ్రామంలో విద్యాగణపతి, రామలింగేశ్వరస్వామి, నాగదేవత పున ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రెండవ రోజు భక్తిశ్రద్ధలతో ఆవాహిత దేవతాహోమం, ప్రదోష పూజలు చేసి భక్తులు పంచామృతంతో విగ్రహ అభిషేకం శ్రవణ్, పవన్, శరత్ చంద్ర, సంతోష్, భాస్కర శర్మ అర్చకులు భక్తులచే అభిషేకాలు చేయించారు. సాయంత్రం విగ్రహాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో శోభ యాత్ర కొనసాగింది. అన్నదానం మన్నె ప్రతాప్ సాయిశ్వర్ రెడ్డి దంపతుల సహకారంతో నిర్వహించారు. ఎక్కడ చూసినా జైశ్రీరామ్ నినాదాలతో మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో మన్నె బుచ్చిరెడ్డి, మన్నె వెంకటిరెడ్డి,రఘునాథ్ రెడ్డి,పట్వారి నాగిరెడ్డి భీమిరెడ్డి హరిచంద్ర రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, వసుంధర్ రెడ్డి,విజయ్ శెట్టి,జైపాల్ రెడ్డి, నాగరాజు రెడ్డి, వెంకటేశ్వర్లు,వెంగల్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, పురుషోత్తం రెడ్డి, వీరాచారి, రాజావర్ధన్ రెడ్డి, అసురాధ, రాణి, అరుణ తదితర భక్తులు పాల్గొన్నారు.

